AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం


www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

epaper.aakshitha.com




akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 156 | ఆదివారం 28, జనవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



బిజెపిని ఓడించే సత్తా కేవలం బిఆర్ఎస్‌కు మాత్రమే ఉందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు అన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ముగ్గురు ఎంపిలను, ఇద్దరు ఎమ్మెల్యేలను బిఆర్ఎస్ అభ్యర్థులు మాత్రమే ఓడించారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలంటే బిఆర్ఎస్‌కు మాత్రమే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి బిజెపిని ఓడించే సత్తా లేదన్నారు. జీహెచ్ఎంసీ ప్రజలంతా కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుందని.. కానీ హైదరాబాద్ బయట స్వల్ప ఓట్ల తేడాతో సీట్లు తగ్గాయని.. 14 సీట్లలో స్వల్ప తేడాతో కోల్పోయామని కేటీఆర్ అన్నారు.

# బిజెపిని ఓడించే సత్తా బిఆర్ఎస్‌కు మాత్రమే ఉంది

- అసెంబ్లీలో ముగ్గురు ఎంపిలను, ఇద్దరు ఎమ్మెల్యేలను ఓడించాం
- కాంగ్రెస్ జోడో..అంటుంటూ.. నేతలు ఛోడో అంటున్నారు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

వివరాలు 2లో..

# ఎన్నికల హామీల అమలు దిశగా అడుగులు



- కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం
- లోక్‌సభ నియోజకవర్గం కేంద్రంగా బిసి స్టడీ సర్కిల్
- సంక్షేమ హాస్టళ్లకు గ్రీన్ ఛానల ద్వారా నిధులు
- హాస్టళ్లకు సొంతభవనాలు నిర్మించేలా చర్యలు
- బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖలపై సమీక్షలో సిఎం రేవంత్

2లో



# గాల్లో దీపంలా విద్యార్థినుల భద్రత

## ఓయూ లేడీస్ ఘటనపై కవిత విమర్శలు



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ పాలనలో విద్యార్థినిల భద్రత గాల్లో దీపంగా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఇందుకు ఉస్మానియా పీజీ లేడీస్ హాస్టల్ ఘటనే నిదర్శన్నారు. శుక్రవారం రాత్రి సమయంలో ఉస్మానియా యూనివర్శిటీలోని లేడీస్ హాస్టల్ లోకి ప్రవేశించిన ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తుల్లో ఒకరిని విద్యార్థినులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై శనివారం ఉదయం విద్యార్థులు ఆందోళన చేపట్టారు. దీనిపై ఎక్స్ వేదికగా కవిత స్పందించారు. మొన్న ఓయూ పరిధిలోని అమ్మాయిల వసతి గృహాల వద్ద ఆగంతకుల అల్లర్లు మితి మీరుతున్నాయని వార్తలు వచ్చినా.. ప్రభుత్వం మేల్కోలేదని ఆమె మండిపడ్డారు. ఫలితంగా ఆగంతకులు రెచ్చిపోయి నిన్న సికింద్రాబాద్ అమ్మాయిల వసతి గృహంలోకి చొరబడ్డారు... అమ్మాయిలు అప్రమత్తంగా ఉండి ఒకరిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు..



# ఆప్ ప్రభుత్వం కూల్చివేతకు బిజెపి కుట్ర

- ఒక్కో ఎమ్మెల్యేకు 25 కోట్ల ఆఫర్
- ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు

వార్త 2లో

# భార్య ఆత్మహత్య.. భయంతో భర్త బలవన్మరణం

ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం కొల్హారిలో విషాదం చోటు చేసుకున్నది. భార్య ఆత్మహత్య చేసుకున్న రోజే భర్త బలవన్మరణానికి పాల్పడ్డాడు. మహారాష్ట్రకు చెందిన పల్లవితో కొల్హారి గ్రామనికి చెందిన విజయ్‌కి గతేడాది మే నెలలో వివాహం జరిగింది. సంక్రాంతి పండగకు పుట్టింటికి వెళ్లిన పల్లవి.. శుక్రవారం మధ్యాహ్నం అత్తగారి ఇంటికి వచ్చింది. కుటుంబసభ్యులు వ్యవసాయ పనులు ముగించుకుని సాయంత్రం ఇంటికి వచ్చేసరికి పల్లవి పురుగు మందు తాగి అపస్మారక స్థితి లోకి పోయింది. దీంతో వెంటనే ఆమెను రిమ్స్‌కు తర లించారు. అయితే అప్పటికే పల్లవి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.



# ఎమ్మెల్సీలుగా కోదండరాం, మీర్ అమీర్ అలీఖాన్.. అధికారిక ఉత్తర్వులు జారీ

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీలను తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆమోదించారు. తెలంగాణ జన సమితి వ్యవస్థాపకుడు, ప్రొఫెసర్ కోదండరాం , మీర్ అమీర్ అలీఖాన్‌లను ఎమ్మెల్సీలుగా నియమించారు. వీరిద్దర్ని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన ప్రొఫెసర్ కోదండరామ్, సియాసత్ పత్రిక రెసిడెంట్ ఎడిటర్ జావెద్ అలీఖాన్ కుమా రుడు మీర్ అమీర్ అలీఖాన్‌లను ఎమ్మెల్సీలుగా ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ఈ రెండు ఎమ్మెల్సీ పోస్టులు ఎప్పటి



నుంచో ఖాళీగా ఉన్నాయి. బీఆర్ఎస్ మొదట వీటి భర్తీ కోసం దాసోజు శ్రవణ్, కె.సత్యనారాయణ పేర్లను ప్రతిపాదించింది. ఈ ఫైలును గవర్నర్‌కు పంపించగా ఆమె తిరస్కరించిన విషయం తెలిసిందే.

# ఫిబ్రవరి ఒకటిన ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



ఫిబ్రవరి ఒకటో తేదీన గజ్వేల్ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ సమక్షంలో ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణం చేయనున్నారు. నవంబర్‌లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా.. డిసెంబర్ 3న ఫలితాలు వెల్లడయ్యాయి. అదే నెల 9న కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులతో ప్రోటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ ప్రమాణస్వీకారం చేయించారు. అంతకు ముందురోజు అర్ధరాత్రి కేసీఆర్ ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కాలుజారి పడిపోగా తుంటికి గాయమైంది. ఆ తర్వాత యశోద ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకున్నారు. ఇటీవల ఆయన కోలుకున్నారు. ప్రస్తుతం ఊతకర్ర సహాయంతో నడుస్తున్నారు. ఇదిలా ఉండగా.. గజ్వేల్‌లో కేసీఆర్ వరుసగా మూడోసారి హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేశారు.

# కొండగట్టుకు పోటెత్తిన భక్తులు

వార్త 2లో

## కామా రెడ్డిలో రోడ్డు విస్తరణ పనులు



వార్త 2లో

## సొంతింటిని కూల్చిన ఎమ్మెల్యే రమణారెడ్డి

## అమిత్‌షా తెలంగాణ పర్యటన రద్దు



వార్త 2లో

# ఆప్ ప్రభుత్వం కూల్చివేతకు బిజెపి కుట్ర

### ఒక్కో ఎమ్మెల్యేకు 25కోట్ల ఆఫర్

### ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

తన ప్రభుత్వాన్ని కూల్చేందుకు బిజెపి కుట్రలు పన్నిందని ఢిల్లీ సీఎం అర్వింద్ కేజీవ్రాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బీజేపీ నేతలు కుట్రపన్నుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం కూల్చేందుకు ఇటీవలె కొందరు బీజేపీ నాయకులు తమ ఎమ్మెల్యేలను సంప్రదించారని చెప్పారు. 21 మంది ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలతో చర్చలు జరిపారని ఆరోపించారు. తాను ఈ విషయం పై ఏడుగురితో మాట్లాడానని వారంతా తిరస్కరించామని చెప్పారని తెలిపారు. కొన్ని రోజుల తర్వాత కేజీవ్రాల్‌ను అరెస్టు చేస్తామని తమ ఎమ్మెల్యేలతో వారు చెప్పినట్టు తెలిసిందని కేజీవ్రాల్ అన్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యేలపై విరుచుకు పడతామని బెదిరింపులకు గురిచేశారని తెలిపారు. ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని కూల్చేస్తామని హెచ్చరించారని ఇందుకు ఒప్పుకుంటే 25 కోట్లు ఇచ్చి ఎన్నికల్లో బీజేపీ టికెట్‌పై పోటీ చేయిస్తామని ఆప్ ఎమ్మెల్యేలతో చెప్పారని కేజీవ్రాల్ అన్నారు. మద్యం కుంభకోణంపైనా దర్యాప్తు చేసేందుకు తనను అరెస్టు చేయడం లేదని కేవలం ప్రభుత్వాన్ని కూల్చేందుకు తనని అరెస్టు చేస్తున్నారని కేజ్రివాల్ అన్నారు. గత తొమ్మిదేళ్లలో ఆప్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఎన్నో కుట్రలు పన్నారని ఆరోపించారు. కానీ అవి ఏ మాత్రం విజయం సాధించలేదని తెలిపారు. దేవుడు, ప్రజలు ఎల్లప్పుడూ తమకు మద్దతు ఇచ్చారని అన్నారు. ఢిల్లీ ప్రజలు ఆప్ ని అమితంగా ప్రేమిస్తారని చెప్పారు. తమ ఎమ్మెల్యేలంతా కలిసి ఉన్నారని ఆప్ చీఫ్ తెలిపారు. ఆప్‌కు చెందిన మొత్తం 21 మంది ఎమ్మెల్యేలతో బీజేపీ పెద్దలు చర్చలు జరిపారని అన్నారు. తమ ప్రభుత్వాన్ని కూలగొట్టే ప్రయత్నంలో భాగంగానే ఇలా చేస్తోందని మండిపడ్డారు. ఈ మేరకు కేజీవ్రాల్ ఓ ట్వీట్ చేశారు. '21 మంది ఎమ్మెల్యేలతో చర్చలు జరిగాయి. ఇతర ఎమ్మెల్యేలతో కూడా సంప్రదింపులు జరుపుతున్నాం. ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని కూల్చేస్తాం. మీరు కూడా మాతో రావొచ్చు. రూ.25 కోట్లు ఇస్తాం ఎన్నికల్లో బీజేపీ టికెట్‌పై పోటీ చేయండి' అంటూ తమ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే ప్రయత్నం చేసిందని కేజీవ్రాల్ ఆరోపించారు. అయితే ఆప్ ఎమ్మెల్యేలు అందరూ బీజేపీ ఆఫర్‌ను తిరస్కరించినట్లు వెల్లడించారు.

కామారెడ్డిలో రోడ్డు విస్తరణ పనులు

# సొంతింటిని కూల్చిన ఎమ్మెల్యే రమణారెడ్డి

**కామారెడ్డి,అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థులు కేసీఆర్, రేవంత్ రెడ్డిని ఓడించి సంచలనంగా మారిన బీజేపీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి ప్రజా సేవలోనూ తన మార్కు చూపిస్తున్నారు. తన గొప్ప మనసు చాటుకున్నారు. నియోజవర్గంలో రోడ్డు విస్తరణ కోసం ఏకంగా తన సొంత ఇంటినే కూల్చేస్తున్నారు. దీంతో కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డిపై అంతటా ప్రశంసలు కురుస్తున్నాయి. కామారెడ్డిలో రోడ్డు ఇరుకుగా ఉండడంతో విస్తరించాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకోసం అడ్డుగా ఉన్న నిర్మాణాలను తొలగించాల్సి ఉంటుంది. దీంతో ఎమ్మెల్యే ఇంటి నుంచి పాత బస్టాండ్ వరకు రోడ్డు వెడల్పు కోసం అడ్డుగా ఉన్న నిర్మాణాలకు అధికారులు నోటీసులివ్వనున్నారు. రోడ్డును విస్తరించడానికి అడ్డుగా ఉన్న వాటిలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ నివాసం కూడా ఉంది. అలాగే రెండు సినిమా థియేటర్లు కూడా ఉన్నాయి. కాగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో రమణారెడ్డి సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. కామారెడ్డి బరిలో నిలిచిన సీఎం అభ్యర్థులు కేసీఆర్, రేవంత్ రెడ్డిని ఓడించారు. బరిలో అగ్ర నేతలు ఉన్నప్పటికీ ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా ప్రచారం చేసిన రమణారెడ్డి చివరికి విజయాన్ని అందుకున్నారు. కాగా ఎన్నికల ప్రచారం సమయంలో తన సొంత డబ్బులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని రమణారెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. నిజానికి రమణారెడ్డి గత కొన్నేళ్లుగా స్వచ్ఛంద సేవలో ప్రజలతో మమేకం అయ్యారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పలు పనులను చేపట్టారు. అందుకే ఆయనను కెసిఆర్, రేవంత్ రెడ్డిలు ఓడించలేక పోయింది.

# అమిత్‌షా తెలంగాణ పర్యటన రద్దు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన వాయిదా పడింది. ఈ మేరకు కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి ఓ ప్రకటనను విడుదల చేశారు. ఆదివారం అమిత్ షా రావాల్సి ఉండగా బీహార్ పరిణామాల నేపథ్యంలో వాయిదా వేసుకున్నారు. పార్లమెంట్ ఎన్నికలపై కమలం పార్టీ సీరియస్ ఫోకస్ పెట్టింది. అందులో భాగంగా ఆదివారంబీజేపీ అగ్రనేత అమిత్ షా తెలంగాణలో పర్యటించి ఒకే రోజు మూడు సభల్లో పాల్గొనాలని నిర్ణయించారు. అయితే కొన్ని అత్యవసర పనుల వల్ల అమిత్ షా పర్యటన రద్దు అయ్యింది. దీంతో అమిత్ షా పాల్గొనాల్సిన కరీంనగర్, మహబూబ్‌నగర్, హైదరాబాద్ సమావేశాలు వాయిదా పడినట్లైంది. బీహార్‌లో తాజా రాజకీయ పరిణామాలతో అమిత్ షా టూర్ రద్దు అయినట్లు సమాచారం. త్వరలోనే అమిత్ షా తెలంగాణ పర్యటన ఉంటుందని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. షెడ్యూల్ ప్రకారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదివారం రాష్ట్రానికి రావాల్సి ఉంది. కానీ బిహార్ లో జరుగుతున్న రాజకీయ పరిణామాలతో తెలంగాణలో అమిత్ షా పర్యటన రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. కొన్ని అత్యవసర పనుల వల్ల రాష్ట్రంలో అమిత్ షా పర్యటన వాయిదా పడినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కరీంనగర్, మహబూబ్ నగర్,హైదరాబాద్ సమావేశాలు వాయిదా వేసినట్లు ఓ ప్రకటనలో వెల్లడించారు. బిహార్ రాజకీయ పరిస్థితుల కారణంగా అమిత్ షా రేపటి తెలంగాణ పర్యటన రద్దు చేసుకున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం లోని కొంగరకలాన్ గ్రామంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల పార్టీ అధ్యక్షులతో అమిత్ షా సమావేశం ఉంటుందని ఎ÷-లాన్ చేశారు. అయితే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొలిసారి అమిత్ షా రాష్ట్రానికి వస్తున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో బీజేపీ మంచి ఫలితాలను సాధించింది. 8 స్థానాల్లో గెలవడమే కాకుండా మరో 18 స్థానాల్లో రెండో స్థానంలో నిలిచింది. దీంతో బీజేపీ బాగా బలపడుతోందని హైకమాండ్ అంచనాకు వచ్చింది. ఈ క్రమంలో పార్టీ నేతకు దిశానిర్దేశర చేయాలని అనుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్టీ నేతలు వర్గ పోరాటానికి దిగడంతో పార్టీ ఎక్కువగా నష్టపోయింది. సీనియర్లు అందరూ ఓడిపోవడానికి వర్గ పోరాటమే కారణమని భావిస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం.. బీజేపీ హైకమాండ్ ఢిల్లీలో ఓ వార్ రూం సిద్ధం చేసింది. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అదే వార్ రూం పని చేసే ?అవకాశాలు ఉన్నాయి. అక్కడి నుంచి వచ్చే సూచనలు, సలహాలు ఆధారంగా పని చేసే అవకాశాలు ఉన్నాయి. కనీసం పది నియోజకవర్గాల్లో గెలుపు అవకాశాలు ఉన్నాయని ఆ దిశగా ప్రయత్నించాలని ఇప్పటికే దిశానిర్దేశర చేశారు. .

# కొండగట్టుకు పోటెత్తిన భక్తులు

**కొండగట్టు, అక్షిత ప్రతినిధి :**

జగిత్యాల జిల్లా కొండగట్టు అంజన్న ఆలయానికి భక్తులు పోటెత్తారు. శనివారం కావడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. అలాగే మేడారం జాతర సమీపిస్తున్న నేపథ్యంలో స్వామివారి దర్శనానికి రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చారు. క్యూలైన్లు నిండి వెలుపల వరకు బారులు తీరారు. అంజన్న దర్శనానికి గంటకుపైగా సమయం పడుతున్నది. వందలాది వాహనాలతో ఘాటు రోడ్డు, ఆలయ పరిసరాలు కిక్కిరిశాయి. మేడారం జాతరకు ముందు అంజన్నను దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తున్నది.

# బిజెపిని ఓడించే సత్తా బిఆర్ఎస్‌కు మాత్రమే ఉంది

### అసెంబ్లీలో ముగ్గురు ఎంపిలు, ఇద్దరు ఎమ్మెల్యేలను ఓడించాం

### కాంగ్రెస్ జోడో..అంటుంటూ..నేతలు ఛోడో అంటున్నారు

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**





బిజెపిని ఓడించే సత్తా కేవలం బిఆర్ఎస్‌కు మాత్రమే ఉందని పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటి రామారావు అన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ముగ్గురు ఎంపిలను, ఇద్దరు ఎమ్మెల్యేలను బిఆర్ఎస్ అభ్యర్థులు మాత్రమే ఓడించారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలంటే బిఆర్ఎస్‌కు మాత్రమే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి బిజెపిని ఓడించే సత్తా లేదన్నారు. జీహెచ్ఎంసీ ప్రజలంతా కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుందని.. కానీ హైదరాబాద్ బయట స్వల్ప ఓట్ల తేడాతో సీట్లు తగ్గాయని.. 14 సీట్లలో స్వల్ప తేడాతో కోల్పోయామని కేటీఆర్ అన్నారు. శనివారం యూసుఫ్‌గూడాలో నిర్వహించిన బీఆర్ఎస్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హామీలు నెరవేర్చలేక బీఆర్ఎస్‌ను బద్నామ్ చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ గొంతు పిసుకుతా అని రేవంత్ మాట్లాడారని.. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసినందుకు కేసీఆర్ గొంతు పిసుకుతారా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ భారత్ జోడో అంటుంటే ఆయన పార్టనర్స్ అంతా రాహుల్ చోడో అంటున్నారని ఎద్దేవా చేశారు. మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్, నితీష్ కుమార్ అందరూ కాంగ్రెస్‌ను వదిలేస్తున్నారన్నారు. బీజేపీని ఎదుర్కొనే సత్తా కాంగ్రెస్‌కు లేదన్నారు. బీజేపీని ఎదుర్కొనే సత్తా కేసీఆర్, మమతా బెనర్జీ, అరవింద్ కేజీవ్రాల్ లాంటి నాయకులకే ఉందన్నారు. మహాలక్ష్మి పథకం పెట్టి మహిళల మధ్య గొడవలు పెట్టారన్నారు. ఫ్రీ బస్సు మంచిదే కానీ బస్సుల సంఖ్య పెంచాలని హితవుపలికారు. ఆటో డ్రైవర్ల పొట్ట కూడా కొట్టారన్నారు. ఒక పథకం పెట్టినపుడు సరైన ప్రణాళిక ఉండాలని సూచించారు. రాష్టంలో కోటి 57 లక్షల మంది మహిళలకు రూ.2500 ప్రతినెలా ఎప్పుడు ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే కాంగ్రెస్ భయంలో ఉంటదన్నారు.కిషన్‌రెడ్డి అంబర్ పేటలో ఎమ్మెల్యేగా ఓడిపోయి సానుభూతితో ఎంపీగా గెలిచారన్నారు. ఎంపీగా గెలిచిన కిషన్ రెడ్డి కేంద్ర మంత్రి అయ్యాక ఒక్క బస్తీకైనా ఎమన్నా మంచి పని చేశారా అని నిలదీశారు. దేవుని పేరు చెప్పి రాజకీయాలు చేయడం తప్ప కిషన్ రెడ్డి చేసింది ఏముందని ప్రశ్నించారు. మోడీ ప్రియాయమైన ప్రధాని కాదని.. పిరమైన ప్రధాని అని జనాలు అంటున్నారన్నారు. భారత్ మొత్తంలో అట్టర్ ఎ÷-లాఫ్ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అంటూ విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీవి ఫెవికాల్ బంధమని కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు బీఆర్ఎస్ ఉన్నప్పుడు ఇంటింటి సమగ్ర సర్వే చేశామని.. తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డుపైకి తీసుకువచ్చిందని రామారావు విమర్శించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం తెలంగాణ భవన్‌లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిచామన్నారు. చాలా నియోజకవర్గాల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయామన్నారు. మోసం చేయడం కాంగ్రెస్ నైజమన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌కు బంగారు ప్లేటులో తెలంగాణను పెట్టి ఇచ్చామన్నారు. ఇండియా కూటమి నుంచి ఒక్కో పార్టీకి బయటకు వెళ్లిపోతుందన్నారు. బీజేపీని ఓడించాలంటే కాంగ్రెస్ సాధ్యం కాదన్నారు. కాంగ్రెస్‌ను భరించాలంటే తమ వల్ల కాదని నితీశ్‌కుమార్ అంటున్నారన్నారు. కూటమికి నితీశ్ కుమార్ కూడా బైబై చెప్పారని, బీజేపీని ఆపాలంటే ప్రాంతీయ పార్టీలతోనే సాధ్యమని స్పష్టం చేశారు. కేసీఆర్ బొండిగ పిసికేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నాడని.. బీఆర్ఎస్‌ను ఖతం చేయాలని బండి సంజయ్ అంటున్నాడని, రాష్టాన్ని అభివృద్ధి చేసినందుకా, హైదరాబాద్‌ను అభివృద్ధి చేసినందుకా? అంటూ నిలదీశారు. కాంగ్రెస్ నేతలు వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారని, ఉచిత బస్సు పథకం రచ్చరచ్చ అయ్యిందన్నారు. ఆరున్నర లక్షల మంది ఆటో డ్రైవర్లు ఆగమైపోయారన్నారు.బిల్డప్ కోసం పథకాలు తెస్తే పరిస్థితి ఇలాగే ఉంటుందన్నారు. రాష్ట్రంలో 51శాతంపైగా మహిళలు ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీది ఫెవికాల్ బంధమని విమర్శించారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితాను పంపితే తిరస్కరించిన గవర్నర్, కాంగ్రెస్ పంపగానే ఆమోదించిందన్నారు. రేవంత్‌రెడ్డి గవర్నర్‌ను కలువగానే రెండు ఎమ్మెల్సీలను ఖరారు చేశారని ఆరోపించారు. కిషన్‌రెడ్డికి మరోసారి ఓటు అడిగే హక్కులేదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోతే ప్రజలు బాధపడి సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా గెలిపించారని, కేంద్రమంత్రిగా ఒక్క పని చేయలేదన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి రూపాయి నిధులు కూడా కిషన్ రెడ్డి కేటాయించలేదని విమర్శించారు. కేంద్రమంత్రిగా ఉండి ఎందుకు దండగ అన్నారు. కాంగ్రెస్ అలవిగాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. మోదీ పాలనలో ధరల పెరుగుదల తప్ప మరేమీ లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ రెండూ ఒక్కటేనన్న కేటీఆర్. ఇద్దరూ కలిసి రాష్ట్రంలో డ్రామాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. హామీలను అమలు చేయమంటే కాంగ్రెస్ నేతలకు కోపమొస్తుందని.. ఇందుకు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు సరైన సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్, బీజేపీకి వ్యతిరేకంగా కూటమిని గెలిపించాల్సిన ఉందని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# ఎన్నికల హామీల అమలు దిశగా అడుగులు

### కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం

### లోక్‌సభ నియోజకవర్గం కేంద్రంగా బిసి స్టడీ సర్కిల్

### సంఓఏమ హాస్టళ్లకు గ్రీన్ ఛానల ద్వారా నిధులు

### హాస్టళ్లకు సొంతభవనాలు నిర్మించేలా చర్యలు

### బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖలపై సమీక్షలో సిఎం రేవంత్

**హైదరాబాద్,**



ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు నగదుతో పాటు తులం బంగారం ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖలపై సమీక్ష నిర్వహించిన సీఎం.. పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రతి లోక్‌సభ నియోజకవర్గంలో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటుపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ హాస్టళ్లకు గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులు విడుదల చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించేందుకు స్థలాలు గుర్తించి, అంచనాలు తయారు చేయాలన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు తులం బంగారం ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఈ క్రమంలో అంచనాలు రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రూ. లక్షతో పాటు తులం బంగారం ఇచ్చేలా ప్రణాళికను అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ నిర్వహణకు అవసరమైన పూర్తి బడ్జెట్‌ను అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. అంచనా వ్యయం ఆధారంగా గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులువిడుదల చేద్దామని తెలిపారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకుల పాఠశాలలకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని సీఎం ఆదేశించారు. అవసరమైన చోట సొంత భవనాలు నిర్మించేందుకు భూమిని గుర్తించాలన్నారు. సొంత భవనాలు నిర్మించేందుకు అంచనా వ్యయాన్ని రూపొందించాలని సూచించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల్లో నగదుతో పాటు తులం బంగారం అందించేందుకు అంచనా బడ్జెట్‌ను రూపొందించాలని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గం ఒక యూనిట్‌గా బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు అంశంపై పూర్తి అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశానికి మంత్రులు పొన్నం ప్రభాకర్ , సీతక్క, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.



# ముకిరితో విద్యార్థుల అవస్థలు

### - ఇబ్బంది పడుతున్న పట్టించుకోని పాలకులు

### - నిద్ర మత్తులో అధికారులు

### - రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘటన








**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

మురికి కాలువలతొ విద్యార్థులు ఇబ్బంది పడుతున్న ఘటన రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చోటుచేసుకుంది. పాఠశాలలో ప్రవేశ ద్వారం నుండి మొదలు ఎక్కడ చూసినా చెత్త చెదారం, డ్రైనేజీ మురుగు మడుగులు తో గందరగోళ పరిస్థితి ఉంది. ఎన్ని సార్లు అధికారులకి, పాలకులకు విన్నపించిన పట్టించుకునే నాథుడు కరువయ్యి, నిద్రావస్థ నుండి తెరుకోడం లేదు. పాఠశాలలో విద్యార్థులు మధ్యాహ్నం బోజన సమయంలో కూడా పందులు తిరుగుతూ మీదకి వచ్చే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ సమస్యలు అన్ని పరిష్కారం కోసం విద్యార్థులు ఎదురు చూస్తున్నారు.

# కాళీ మాత గుడిలో మూఢ నమ్మకాల పేరు తో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌కు పిర్యాదు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

ప్రజల్లో ఉన్న భక్తి ని ఆసరాగా చేసుకుని, క్షుద్ర పూజలు చేస్తూ, అమాయక ప్రజల నుండి డబ్బులు వసూల్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మియాపూర్ బి. కే. ఎన్ క్లేవ్ నివాసి తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కు వ్రాత పూర్వక%శీ%గా పిర్యాదు చేసినట్లు తెలిపారు. మియాపూర్ బస్ డిపో పక్కన ఉన్నటువంటి కాళీమాత ఆలయంలో ఉన్న పూజారి సందీప్ ఇతనితోని నలుగురిని కలుపుకొని ఆలయంలో ఏర్పాటు చేసిన సెక్యూరిటీ పర్పస్ సీసీ కెమెరాలను తొలగించి పూజారి సందీప్ కు స్నేహితులైనటువంటి బోరబండలో నివాసం ఉండే ఆటో డ్రైవర్ అనిల్ గౌడ్, మియాపూర్ ప్రాంతానికి చెందిన శ్రావణ్ నాయుడు, బాలానగర్ ప్రాంతానికి చెందిన గోపాల్, బాచుపల్లిలో నివాసం ఉండే ప్రభాకర్ రెడ్డి అనే వ్యక్తులను కలుపుకొని అమ్మవారి టెంపుల్ అర్ధరాత్రి 12 గంటల వరకు ఓపెన్ పెడుతూ వచ్చే భక్తులకు మాయమాటలు చెప్పి పిల్లలు లేని వారికి పిల్లలు పుడతారని, మీకు ఉన్న సమస్యలను పూజలు చేసి దూరం చేస్తామని ఈజీ మనీ కోసం కాళీ మాత టెంపుల్ లో దున్నపోతులను బలిస్తూ వచ్చే భక్తుల దగ్గర మాయమాటలు చెబుతూ లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని పిర్యాదు లో తెలిపారు. రాత్రి సమయంలో అమ్మాయిల ఫోటోలకు నిమ్మకాయతో మొలలు కుచ్చుతూ వచ్చేవారితో హోమంలో అమ్మాయి ఫోటోలను కాలబెడుతూ క్షుద్ర పూజలు చేస్తూ వచ్చే భక్తులతో మందు బాటిల్ తెప్పిస్తూ అమ్మవారికి పోయాలని లేకపోతే మీకు మంచి జరగదని మోసం



చేస్తున్నారని పేర్కొన్నారు. అమ్మవారికి సమర్పించే విలువైన వస్తువులు మరియు డెవలప్మెంట్ కోసమని డబ్బులు వసూలు చేస్తూ అనేక అసంఘీక కార్యక్రమాలకు పాల్పడుతున్నటువంటి కాళీ మాత టెంపుల్ లో పూజారి సందీప్ పి.అనిల్ గౌడ్ లు గుడి మొత్తం నాదే అని చెప్పి గూగుల్ పే ఫోన్ పే ద్వారా పైసలు వసూలు చేయడం మొదలు పెట్టి కాళీమాతకు సంబంధించిన 200 చీరలు మరియు భక్తుల దగ్గర డెవలప్మెంట్ కోసం అని వసూలు చేసిన డబ్బులు వీరి వ్యక్తిగత అవసరాల



కోసం వాడుకుంటూ, టెంపుల్ కు పెట్టకుండా టెంపుల్ కమిటీ వారికి తెలియకుండా వీరు పెత్తనం చెలాయిస్తూ ఉన్నారని, కావున వీరు ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా ఎలాంటి దౌర్జన్యాలు చేయకుండా తగిన విచారణ జరిపి సీసీ కెమెరాలు పునరుద్ధరించి వారి చేతిలో అమాయక ప్రజలు మోసపోకుండా చూడాలని ఆయన కోరారు.

# అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై దూకుడు పెంచిన వరంగల్ మహా నగర పాలక సంస్థ అధికారులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**





వరంగల్ ఆర్టీఏ కార్యాలయం సమీపంలో పుల్లాయికుంట ప్రభుత్వ స్థలంలో నిర్మించిన దుకాణ సముదాయాలను కూల్చి వేసిన బల్దియా డిజాస్టర్ టీం.ఎకరం భూమిని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం కోసం కేటాయించిన అప్పటి అధికారులు.కేటాయించి భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన కొంతమంది బడా వ్యక్తులు.కూల్చివేత లో పాల్గొన్న పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు.అలాగే 11వ డీవిజన్ ములుగు రోడ్ కాపువాడ లో సిల్ట్ ఫోర్ ఫ్లస్ అనుమతులు పొంది నిబ ంధనలకు విరుద్ధం గా పెంట్ హౌజ్ , సిల్ట్ లో ఆక్రమణ లు చేసి నిర్మించిన కట్టడా న్ని బల్దియా టౌన్ ప్లానింగ్, డి ఆర్ ఎఫ్ సిబ్బంది సంయుక్తం గా కూల్చివేశారు.

# ఆదర్శ నేత గంగాధర్

**ఆయన ప్రేరణతో యువత రాజకీయాల్లోకి**

**గంగాధర్ ఆశయ సాధనకు అవిరామంగా భార్గవ్ కృషి**

**మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**







**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ సైనికుడు తిరునగర్ గంగాధర్ ఆదర్శ నేత అని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు కొనియాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆయన ప్రేరణతో యువత రాజకీయాల్లోకి వచ్చారని చెప్పారు. యువత తిరునగర్ గంగాధర్ అడుగుజాడల్లో పయనించాలని నల్లమోతు భాస్కర్ రావు ఆకాంక్షించారు. గంగాధర్ ఆశయ సాధన కోసం ఆయన తనయుడు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ అవిరామంగా కృషి చేస్తున్నారని కితాబిచ్చారు. తిరునగరు గంగాధర్ 4వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి తిరునగరు భార్గవ్, తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డితో కలిసి శ్రద్ధాంజలి ఘటించి నల్లమోతు భాస్కర్ రావు నివాళి అర్పించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మెరుగు రోశయ్య, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు మోసిన్ అలీ, ధీరావత్ స్కైలాబ్ నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మగ్దూం పాషా, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నత లక్ష్యాలతో విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరాలి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వంగపాహడ్ ప్రాథమిక పాఠశాల లో రెండవ డివిజన్ కార్పొరేటర్ రవి నాయక్ తన సొంత ఖర్చులతో పాఠశాలకు బ్యాండ్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని మంచి వృద్ధిలోకి రావాలని కోరుకున్నారు. ఏలాంటి మౌలిక వసతులు కావాలన్నా తన దృష్టికి తీసుకురావాలని తన వంతు సాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాడూరి శ్రీనివాస్ ఉపాధ్యాయులు గ్రామస్తులు దోమ కుమార్. దేవయ్య, మురళి, నర్మెట పాల్గొన్నారు.

# నూతనంగా ఎమ్మెల్సీ గా ఎన్నికైన కోదండరామ్ కు అభినందనల వెల్లువ..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

తెలంగాణ రాష్ట్ర సాధన లో కీలక పాత్ర పోషించిన కోదండరాం విశేషమైన కృషి ని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యునిగా నియామకమైన సందర్భంగా ప్రొ. కోదండరాం కి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగినది. అవకాశ వాద రాజకీయ నాయకులు కోదండ రాం సేవలు వినియోగించుకుని అధికారములోకి రాగానే కుటుంబ సభ్యులకు పదవులు ఇచ్చి శ్రమించిన వారిని ఉద్దేశ్య పూర్వకంగా పక్కకి నెడుతూ అదే బంగారు తెలంగాణ అంటూ ప్రగల్భాలు పలికారు. కానీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమంలో వ్యూహాత్మక ఎత్తుగడలు వేసి కేంద్రం కీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అవశ్యకతను సవివరంగా కళ్లకి కట్టినట్టుగా చెప్పిన సవ్యసాచి కోదండరాం అయనను గౌరవించుకోవడం మన అందరి బాధ్యత అని ఎమ్మెల్సీ గా ఎన్నిక చేసిన కాంగ్రెస్ అధిష్టానం వర్గం దన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ ము కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్ల సంజీవరెడ్డి, వీరమల్ల వీరేందర్ గౌడ్,బి.కృష్ణ ముదిరాజ్, ఎస్ సురేష్ ముదిరాజ్, ముద్దంగుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# వీగిపోయిన సూర్యాపేట చైర్ పర్సన్ పై అవిశ్వాసం తీర్మానం

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట మున్సిపల్ చైర్పర్సన్ వైస్ చైర్పర్సన్ పై 32 మంది వార్డ్ కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం వీగిపోయింది.మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ పై నిఖిల దిలిప్ రెడ్డి వర్గం పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది.అవిశ్వాస తీర్మానం నోటీస్ పై సంతకం పెట్టిన 32 మంది కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో అవిశ్వాసం వీగిపోయింది.కాగా కొండపల్లి నిఖిల దిలిప్ రెడ్డి శిబిరంలో ఉన్న 32మందిలో 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ కనిపించకపోవడంతో కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి శిబిరంలో ఉన్న 31 మంది అవిశ్వాస తీర్మానానికి హాజరు కాలేదు.దీంతో అవిశ్వాసం వీగిపోయిందని కలెక్టర్ ప్రకటించారు.



# పద్మశ్రీ పురస్కారంకు ఎన్నికైన కూరెళ్లకు బిజెపి నాయకుల సన్మానం

**- గ్రంథాలయానికి 30000 రూపాయల ఆర్థిక సహాయం అందజేత**

**- పద్మశ్రీ అవార్డు కూరెళ్ళ విఠలాచార్య దగ్గరికి రావడం ఎంతో గర్వకారణం**

**- పి.వి శ్యామ్ సుందర్ రావు**







**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

సాహిత్యమే ఊపిరిగా ఐదు దశాబ్దాలుగా రచనలు చేస్తున్న కూరెళ్ల విఠలాచార్య భావితరాలకు మార్గదర్శకం అని బిజెపి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పూర్వ అభ్యర్థి పి.వి.శ్యాంసుందర్ రావు అన్నారు. శనివారం రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో కూరెళ్ల విఠలాచార్య స్వగృహం కు వెళ్లి శాలువాతో సత్కరించి గ్రంథాలయానికి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.కూరెళ్ల విఠలాచర్య పద్మశ్రీ అవార్డు రావడంపై హర్షం వ్యక్తం చేశారు.తన ఇంటిని గ్రంథాలయంగా మార్చి లక్షలాది పుస్తకాలు సమకూర్చడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఎంతోమంది పరిశోధక విద్యారుర్థులు నేడు కూరెళ్ల గ్రంథాలయం బాట పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్, దాసరి మల్లేశం,బిజెపి నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ నకిరేకంటి మొగులయ్య,అశోక్,మాదూరి ప్రభాకర్ రావు,కొండం ఉపేందర్, చింతల రామకృష్ణ,అసెంబ్లీ కన్వీనర్ మైళ్ళ నరసింహ,బిజెపి మండల అధ్యక్షులు తాటిపాముల శివకృష్ణ గౌడ్,చిట్యాల పట్టణ అధ్యక్షులు కూరల శ్రీను, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఏలూరి శ్యామ్,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున చారి,ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వల్లపు దుర్గయ్య, బాబురావు ,రాజు, గండికోట హరీష్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్తల రక్షణ కవచంగా ప్రమాదబీమా

**దేశంలోనే అజేయశక్తి 'బీఆర్ఎస్'**

**పార్టీలో సభ్యత్వమున్న ప్రతీ కార్యకర్తకు ప్రమాద బీమా**

**100 కోట్ల రూపాయలకు పైగా బీమా చెల్లింపు**

**రోడ్డు ప్రమాదానికి గురై మృతిచెందిన గంగుల స్వప్న కుటుంబానికి రూ.2 లక్షల చెక్కు అందజేత**

**మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :


భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ దేశంలోనే అజేయశక్తిగా అవతరిస్తోందని మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు.ప్రమాద బీమా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు రక్షణ కవచంగా పనిచేస్తోందని అన్నారు. ఉద్యమ కాలం నుంచి జెండా పట్టి సైనికుల్లా పనిచేస్తున్న కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తోందని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం పొంది ప్రమాదవశాత్తూ మృతిచెందిన ప్రతీ కార్యకర్తకు రూ.2 లక్షల ప్రమాద బీమా అందజేస్తున్నామని అన్నారు. రెండు దశాబ్దాలకు పైగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని క్లిష్ట సమయాల్లోనూ కార్యకర్తలను ఆదుకునే స్థాయికి బీఆర్ఎస్ పార్టీ ఎదిగిందని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని చింతపల్లి గ్రామానికి చెందిన గంగుల స్వప్న రూ.100 చెల్లించి బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వం పొందారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె మృతి చెందారు. ఈ నేపథ్యంలో స్వప్న కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ ఆదుకుంది. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి అందిన రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కును ఆమె నామినీకి మిర్యాలగూడ పట్టణంలోని వైదేహి టౌన్ షిప్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భాస్కర్ రావు అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ చీఫ్ కేసీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కార్యకర్తలకు ఆపన్న హస్తం అందిస్తున్నారని చెప్పారు. పార్టీ కార్యకర్తలను ఆదుకునేందుకు కేటీఆర్ రూ.100 కోట్లకు పైగా ప్రీమియం మొత్తాన్ని బీమా కంపెనీలకు చెల్లించారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలందరికీ అండగా నిలుస్తామని భాస్కర్ రావు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, దామరచర్ల జడ్పీటీసీ అంగోతు లలిత హాతిరాం నాయక్, చింతపల్లి సర్పంచ్ బానావత్ లలిత సక్రు నాయక్, ప్రకాష్ నాయక్, భిక్షం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, షేక్ ఫయాజ్, చెన్ను రామారెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# కనీవినీ ఎరుగని అసమానతల ప్రపంచం !



గుత్తాధిపత్యం పెరుగుతున్నదని, అది అసమానతలకు దారి తీస్తున్నదని ఐఎంఎఫ్ వంటి సంస్థలు అంగీకరించినా నివారణకు ఎలాంటి చర్యలూ తీసుకోవటం లేదు. ప్రపంచంలో నిజ వేతనాలు తగ్గుతున్నట్లు, దీంతో అసమానతలు పెరుగుతున్నట్లు ప్రపంచ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) పేర్కొన్నది. ద్రవ్యోల్బణానికి అనుగుణంగా వేతనాలు పెరగని కారణంగా గడచిన రెండు సంవత్సరాల్లో 79.1 కోట్ల మంది కార్మికులు 1.5 లక్షల కోట్ల డాలర్లు నష్టపోయినట్లు పేర్కొన్నది. ఉమ్మడి రాష్ట్రంలో సవరించటం తప్ప తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండుగా విడివడిన పది సంవత్సరాల్లో ఒక్కసారి కూడా కనీస వేతనాలను సవరించకపోవటం లేదా ముసాయిదా పేరుతో అడ్డుకోవటం తెలిసిందే. ప్రపంచమంతటా ఇదే వైఖరి. 'ఇక్కడ తిరుగులేని ఆర్థిక వాస్తవం ఉంది. దాన్ని మనం తప్పనిసరిగా ఎదుర్కోవాల్సిందే. ఇంత ఆదాయ, సంపద అసమానతను, సంపదల కేంద్రీకరణను చరిత్ర చూడలేదు' అమెరికా డెమొక్రటిక్ సోషలిస్టు బెర్నీ శాండర్స్ ఆక్స్‌ఫామ్ 2024 అసమానతల నివేదికకు రాసిన ముందు మాటలో చెప్పిన మాటలివి. దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక 54వ వార్షిక సమావేశాల సందర్భంగా దీన్ని విడుదల చేశారు. దీనిలో పేర్కొన్న వివరాలు కొందరికి నమ్మశక్యం కానంతగా ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. అమెరికా సమాజంలో దిగువన ఉన్న సగం మంది కంటే ముగ్గురు ఎక్కువ సంపదలను కలిగి ఉన్నారు. అరవై శాతం మంది కార్మికులు చాలీచాలని వేతనాలతో జీవిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానం కారణంగా కార్మికుల ఉత్పాదకత భారీ ఎత్తున పెరిగినప్పటికీ యాభై సంవత్సరాల నాటి కంటే అమెరికా కార్మికుల సగటు వేతనాలు నేడు తక్కువగా ఉన్నాయని శాండర్స్ పేర్కొన్నాడు. ఆక్స్‌ఫామ్ చెప్పినట్లు ఇది ఒక్క అమెరికా సమస్య మాత్రమే కాదు అన్నాడు. 2020 తరువాత ఐదు వందల కోట్ల మంది జనం పేదలుగా మారితే ఐదుగురు కుబేరుల సంపద రెండు రెట్లు పెరిగింది. ఇది ప్రపంచానికి చెడువార్త అన్నాడు. ఈ ప్రపంచం కొద్ది మందికి భూతల స్వర్గం అయితే అత్యధికులకు భూతాల నిలయం. 2020 నాటికి ఉన్న సంపదతో పోలిస్తే బిలియనీర్లు మూడు సంవత్సరాల్లో 34 శాతం లేదా 3.3 లక్షల కోట్ల డాలర్ల మేర పెంచుకున్నారు. ద్రవ్యోల్బణం వీరికి మూడు రెట్ల సంపదను పెంచింది. దీన్ని మరోవిధంగా చెప్పాలంటే ఆ మేరకు సామాన్యుల జేబుల నుంచి మాయమైంది. సంపద అంతా జనాభాలో కేవలం 21 శాతం మంది ఉండే ధనిక దేశాల్లోనే కేంద్రీకృతమైంది. ప్రయివేటు సంపదల్లో 69 శాతం, ప్రపంచ బిలియనీర్లలో 74 శాతం మంది ఇక్కడే ఉన్నారు. ద్రవ్య సంబంధ ఆస్తులలో ప్రపంచంలోని ఒకశాతం మంది వద్ద 43 శాతం, ఐరోపాలో 47, ఆసియాలో 50 శాతం ఉన్నాయి. గుత్తాధిపత్యం పెరుగుతున్నదని, అది అసమానతలకు దారి తీస్తున్నదని ఐఎంఎఫ్ వంటి సంస్థలు అంగీకరించినా నివారణకు ఎలాంటి చర్యలూ తీసుకోవటం లేదు. ప్రపంచంలో నిజవేతనాలు తగ్గుతున్న ట్లు, దీంతో అసమానతలు పెరుగుతున్నట్లు ప్రపంచ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) పేర్కొన్నది. ద్రవ్యోల్బణానికి అనుగుణం గా వేతనాలు పెరగని కారణంగా గడచిన రెండు సంవత్స రాల్లో 79.1 కోట్ల మంది కార్మికులు 1.5 లక్షల కోట్ల డాలర్లు నష్టపోయినట్లు పేర్కొన్నది. ఉమ్మడి రాష్ట్రంలో సవరించటం తప్ప తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండుగా విడివడిన పది సంవత్సరాల్లో ఒక్కసారి కూడా కనీస వేతనాలను సవరించకపోవటం లేదా ముసాయిదా పేరుతో అడ్డుకోవటం తెలిసిందే. ప్రపంచమంతటా ఇదే వైఖరి. విద్య, వైద్యం వంటి సేవలను వస్తువులుగా మార్చి వాటిని ప్రభుత్వం రంగం నుంచి తప్పించి ప్రయివేటు కార్పొరేట్‌లు స్వంతం చేసుకొని లాభాలు దండుకోవటం కూడా అసమానతలకు దారితీస్తున్నది. కాలుష్యాల నిరోధక చర్యలు తీసుకోకుండా గతంలో లబ్ధి పొందిన కార్పొరేట్లే ఇప్పుడు వాటి నివారణ పేరుతో ప్రభుత్వాల నుంచి పెద్ద ఎత్తున రాయితీలు, సబ్సిడీలు పొందుతున్నాయి. పేద, మధ్య తరగతి దేశాలు రుణ భారంతో సతమతం కావటంతో పాటు తీవ్ర అసమానతలు పెరుగుతున్నాయి. ప్రపంచ మొత్తం పేదల్లో 57 శాతం (240 కోట్ల) మంది పేద దేశాల్లో ఉన్నారు. జీవన పరిస్థితి దిగజారటంతో ప్రపంచమంతటా సమ్మెలు, ఆందోళనలు పెరుగుతున్నాయి. అమెజాన్ కంపెనీలో పని చేస్తున్నవారు 30దేశాల్లో 2022లో ఆందోళనలు చేశారు. జీవన వ్యయాల పెరుగుదలకు నిరసనగా 2023లో 122 దేశాల్లో ఆందోళనలు జరిగాయి. కరోనా తరువాత కోట్లాది మంది పౌరుల పరిస్థితి పూర్వపు స్థితికి చేరుకోలేదు. 2017-2020తో పోలిస్తే ప్రపంచ అతి పెద్ద కార్పొరేట్ సంస్థలు 2021-2022లో 89 శాతం లాభాలను పెంచుకున్నాయి. 2023 తొలి ఆరు నెలల వివరాలను పరిశీలిస్తే గత రికార్డు లాభాల చరిత్రను బద్దలుకొడుతున్నట్లు కనిపిస్తున్నది. చమురు, విలాసవస్తువులు, విత్త సంబంధ కంపెనీలకు లాభాలు విపరీతంగా పెరిగాయి. ప్రపంచంలోని 0.001 శాతం కార్పొరేట్లు అన్ని కార్పొరేట్ల లాభాల్లో మూడోవంతు పొందాయంటే సంపదల కేంద్రీకరణ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అమెరికా కంపెనీల్లో 89 శాతం వాటాలు తెల్లవారి చేతుల్లో ఉండగా ఆఫ్రికన్లకు 1.1, హిస్పానిక్‌లకు 0.5 శాతం ఉన్నాయి. పదకొండుశాతం మంది ప్రపంచ బిలియనీర్లు అధికారంలో లేదా రాజకీయ నేతలుగా ఉన్నారు. గడచిన నాలుగు దశాబ్దాలకాలంలో 30 ఐరోపా దేశాలలో మూడు వేల విధానపరమైన ప్రతిపాదనలను పరిశీలించగా ధనికులు మద్దతు ఇచ్చిన వాటినే అమలు జరిపారు తప్ప పేదల వాటిని పట్టించుకోలేదు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) జరిపిన పరిశోధనలో కార్పొరేట్ శక్తుల గుత్తాధిపత్యం పెరగటం వలన అమెరికాలోని వస్తు ఉత్పాదక రంగంలో 76 శాతం మంది కార్మికుల ఆదాయాలు తగ్గాయని తేలింది. ఈ సంస్థలు, కార్మికుల వేతనాలనే కాదు మార్కెట్లను అదుపు చేస్తాయి. అవసరమైన వస్తువులు, సేవలను అందుబాటులో లేకుండా చేస్తాయి. నవకల్పనలు, కొత్త సంస్థలను ఎదగనివ్వకుండా చూస్తాయి. తమ లాభాల కోసం ప్రభుత్వ సేవలను ప్రైవేటీకరించేట్లు చూస్తాయి. తమ లాభాలకు ముప్పురాకుండా ధరలను కూడా పెంచుతాయి. వీటికి ప్రభుత్వాలు ఎల్లవేళలా మద్దతు ఇస్తాయి. అందుకే కొన్ని కార్పొరేట్లు దేశాల జిడిపి కంటే ఎక్కువ సంపదలను కలిగి ఉన్నాయి.

# కాంట్రాక్ట్ విధానాలు మారాలి

### జాతీయ స్థాయిలో ఒకే పాలసీకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలి

### బీఏఐ జాతీయాధ్యక్షుడు ఎస్ఎన్ రెడ్డి డిమాండ్

### రేపట్నుంచి నగరంలో ఆలిండియా బిల్డర్స్ కన్వెన్షన్ సదస్సు

హైదరాబాద్ సిటీబ్యూరో,

జాతీయ స్థాయిలో నిర్ధిష్టమైన కాంట్రాక్ట్ విధివిధానాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బీఏఐ) జాతీయాధ్యక్షుడు ఎస్ఎన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఒకే దేశం-ఒకే పన్ను విధానం తరహాలో కామన్ కాంట్రాక్ట్ డాక్యుమెంట్ విధానాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. బీఏఐ ఆధ్వర్యంలో శనివారం నుంచి ప్రారంభమయ్యే ఆలిండియా బిల్డర్స్ కన్వెన్షన్ సదస్సు వివరాలను గురువారం ఇక్కడ న్యాక్ క్యాంపస్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన వెల్లడించారు. హైటెక్స్‌లో జరిగే ఈ 31వ జాతీయ సదస్సుకు భారీ ఏర్పాట్లు చేశామని, ఈ నెల 27 నుంచి 29 వరకు జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను సైతం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులను విడుదల చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పర్యటించి కాంట్రాక్టర్ల సమస్యలను అధ్యయనం చేసినట్టుగా తెలిపారు. ఈ క్రమంలోనే టెండర్లు, బిల్లుల చెల్లింపుల విషయంలో నిర్ధిష్టమైన ప్రభుత్వ విధానం లేకపోవడమే ఈ రంగంలో సమస్యలకు కారణమని చెప్పారు. పనులు పూర్తి చేసిన బిల్లుల చెల్లింపుల్లో జాప్యం కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. కాగా, సదస్సులో 800లకుపైగా ప్రతినిధులు పాల్గొననున్నారు. నిర్మాణ రంగంలో అధునాతన టెక్నాలజీ, మెటీరియల్, నూతన పరికరాలపై అవగాహన, చర్చాగోష్ఠిలను చేపట్టనున్నారు. ప్రముఖులు, నిపుణుల ప్రసంగాలూ ఉంటాయి. ఇదిలావుంటే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.25 తీసుకురావడంపై ఎస్ఎన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, కాంట్రాక్టర్లకు మధ్య బీఏఐ వారధిగా నిలుస్తుందని సదస్సు ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ బొల్లినేని శీనయ్య స్పష్టం చేశారు. కాంట్రాక్టర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఏఐ రాష్ట్ర అధ్యక్షుడు కే దేవేందర్ రెడ్డితోపాటు కార్యదర్శి సచ్చిదానంద రెడ్డి, మెంబర్స్ కమిటీ చైర్మన్ డీవీఎన్ రెడ్డి, హైదరాబాద్ సెంటర్ చైర్మన్ భూపేందర్ సింగ్, వైస్ చైర్మన్ బల్మూరి సుగుణాకర్ రావు, కోశాధికారి నరేందర్ రెడ్డి, సంకినేని కృష్ణారావు, వి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్‌ల్లో నగదు కటకట

### రూ.3.5 లక్షల కోట్ల లిక్విడిటీ లోటుతో సతమతం

### జీఎస్టీ, అడ్వాన్స్ టాక్స్ చెల్లింపులతో తరుగుదల

### రంగంలోకి దిగిన ఆర్బీఐ

### వ్యవస్థలోకి రూ.2.5 లక్షల కోట్లు ప్రవేశపెట్టనున్న కేంద్ర బ్యాంక్

ముంబై,

దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థ రుణ వితరణకు తగిన నగదు నిల్వలు లేక అల్లాడుతున్నది. జీఎస్టీ, అడ్వాన్సు టాక్స్ చెల్లింపుల ఫలితంగా బ్యాంకుల నుంచి భారీ మొత్తంలో నగదు తరలివెళ్లింది. దీంతో జనవరి 24నాటికి మొత్తం దేశీయ బ్యాంక్‌ల్లో రూ.3.5 లక్షల కోట్ల లిక్విడిటీ (ద్రవ్యత) కొరత ఏర్పడిందని విశ్లేషకులు తెలిపారు. ఈ తరుగుదల 14 ఏండ్ల గరిష్ఠం. బ్యాంకింగ్ వ్యవస్థలో ఎప్పటికప్పుడు తగినంత నగదు ఉండేలా పలు సాధనాలతో మనీ మార్కెట్లో రిజర్వ్‌బ్యాంక్ జోక్యం చేసుకుంటున్నప్పటికీ, రోజురోజుకీ కొరత పెరిగిపోయింది. జనవరి 23న రూ.3.34 లక్షల కోట్లు ఉన్న కొరత 24కల్లా రూ.3.5 లక్షల కోట్లకు చేరిపోయింది. మనీ మార్కెట్లో స్వల్పకాలిక అవసరాలున్న బ్యాంక్‌లు తీసుకోవడం, మిగులు ఉన్న బ్యాంక్‌లు విక్రయించడం చేస్తుంటాయి. వీటిపై కొద్దిపాటి వడ్డీ రేటు ఉంటుంది.

## 14 ఏండ్ల గరిష్ఠానికి కొరత.. ఎందుకు?

కొద్ది రోజుల క్రితం నుంచి పండుగ సీజన్లో క్రమేపీ కరెన్సీ విత్‌డ్రాయిల్స్ జరగడం, కార్పొరేట్లు, హెచ్ఎన్ఐలు వారి ఖాతాల నుంచి అడ్వాన్సు టాక్స్‌కు చెల్లింపులు జరపడం ఒక కారణమైతే జనవరి 20న వస్తుసేవల పన్ను చెల్లింపులతో భారీగా నగదు తరలివెళ్లింది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం తక్కువ వ్యయం చేయడంతో వ్యవస్థలోకి తగినంత నగదు సరఫరా జరగలేదని మనీ మార్కెట్ నిపుణులు తెలిపారు. కొటక్ మహీంద్రా బ్యాంక్ రిపోర్ట్ ప్రకారం జీఎస్టీ చెల్లింపులకు బ్యాంకింగ్ వ్యవస్థ నుంచి రూ.1 లక్ష కోట్లు తరలిపోయాయి.

## అధిక స్థాయిలోనే వడ్డీ రేట్లు

బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీ కొరత కారణంగా కాల్ మనీ, వాణిజ్య పత్రాలు, డిపాజిట్లులతో సహా అన్ని సాధనాలపై స్వల్పకాలిక రేట్లు పెరుగుతాయి. కాల్‌మనీ మార్కెట్లో సగటు రేటు జనవరి 24న 6.83 శాతం ఉండగా, అది 25న 6.8565 వద్దకు పెరిగిపోయింది. ఇటీవల కొన్ని బ్యాంక్‌లు డిపాజిట్ల రేట్లు పెంచిన సంగతి తెలిసిందే. అలాగే రుణాలపై వడ్డీ రేట్లను కూడా అధికం చేస్తాయి. వాస్తవానికి ఆర్బీఐ తాను గతంలో పెంచిన రేట్లకు అనుగుణంగా బ్యాంకులు రేట్లను సర్దుబాటు చేయలేదన్న భావనతోనే ఎప్పటికప్పుడు వ్యవస్థలో లిక్విడిటీని కట్టడి చేస్తున్నదని విశ్లేషకులు వివరిస్తున్నారు. ఎన్నికల సంవత్సరం అయినందున ద్రవ్యోల్బణం పెరగకుండా బ్యాంకింగ్ వ్యవస్థలో నగదు ప్రవాహాన్ని ఆర్బీఐ మేనేజ్ చేస్తున్నదన్నారు. ఈ నేపథ్యంలో మరికొద్దికాలం గరిష్ఠస్థాయిలో వడ్డీ రేట్లు కొనసాగుతాయని వివరించారు.

## వీఆర్ఆర్ వేలం ద్వారా నగదు

బ్యాంకింగ్ వ్యవస్థలో నగదు పెరిగిపోయిన సమయంలో దానిని తీసుకోవడం, కొరత ఏర్పడినపుడు తగినంతగా అందచేయడానికి వీఆర్ఆర్ (వేరియబుల్ రెపో రేటు) వేలాల్ని ఆర్బీఐ నిర్వహిస్తుంది. నగదు అవసరమైన బ్యాంక్‌లు ఈ వేలంలో పాల్గొంటాయి. ఆర్బీఐ ప్రస్తుత రెపో రేటు 6.5 శాతానికంటే మించి ఒక కటాఫ్ రేటును నిర్ణయిస్తుంది. ఈ కటాఫ్‌కంటే ఎక్కువ రేటును బ్యాంక్‌లు కోట్ చేయాల్సి ఉంటుంది.



# తయారీకి ఊతమివ్వాలి

### గ్రీన్ టెక్నాలజీ, ఎగుమతులకు దన్నుగా ఉండాలి

### రాబోయే బడ్జెట్‌లో పన్ను ప్రోత్సాహకాలు, మరిన్ని నిధుల కేటాయింపునకు దేశీయ పరిశ్రమ డిమాండ్

న్యూఢిల్లీ,

దేశంలో తయారీ రంగానికి దన్నుగా, ఎగుమతులను ఉత్సాహపర్చేలా.. రాబోయే బడ్జెట్‌లో పరిశోధనలకు పన్ను ప్రోత్సాహకాలివ్వాలని, మార్కెటింగ్ కార్యకలాపాల విస్తృతికి వీలుగా మరిన్ని నిధులను కేటాయించాలని ఎగుమతిదారులుసహా భారతీయ పరిశ్రమ గురువారం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. పెరుగుతున్న ఎగుమతులకు అనుగుణంగా పెరిగిపోతున్న రవాణా ఖర్చుల నిమిత్తం విదేశాలకు దేశం నుంచి వెళ్తున్న సొమ్మూ ఎక్కువగానే ఉందని తెలియజేసింది. ఈ క్రమంలోనే ప్రైవేట్ రంగంతో భాగస్వామ్యంలో ఓ గ్లోబల్ షిప్పింగ్ లైన్‌నూ అభివృద్ధి చేసే అంశాన్ని పరిశీలించాలని కేంద్రానికి ఇండస్ట్రీ వర్గాలు సూచించాయి. దీనివల్ల భారతీయ సంస్థలకు ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్ఎంఈ)లకు వ్యయభారం తగ్గుతుందన్నాయి. '2021లో ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్ చార్జీగా 80 బిలియన్ డాలర్లకుపైగా మేము చెల్లించుకోవాల్సి వచ్చింది. 2030 నాటికి ఇది 200 బిలియన్ డాలర్లను తాకవచ్చని అంచనా' అని భారతీయ ఎగుమతి సంస్థల సమాఖ్య (ఎఫ్ఐఈవో) ఈ సందర్భంగా పేర్కొన్నది. అలాగే దేశంలో రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్అండ్‌డీ) ప్రగతి కోసం వెయిటెడ్ ట్యాక్స్ డిడక్షన్ 200 శాతానికి పెరగవచ్చన్నది. 'చైనా, అమెరికా, కొరియా, ఇజ్రాయెల్ దేశాల కంటే ఆర్అండ్‌డీపై భారత్ పెడుతున్న ఖర్చు చాలా తక్కువ. దేశ జీడీపీలో 1 శాతానికిలోపే ఉన్నది. ఇది నిజంగా దురదృష్టకరం' అని ఎఫ్ఐఈవో ఉపాధ్యక్షుడు ఇస్రార్ అహ్మద్ అన్నారు. అంతర్జాతీయ కస్టమర్లకు భారతీయ ఉత్పత్తులు, సేవలు అందేందుకు దూకుడుతో కూడిన ఎగుమతి మార్కెటింగ్ అవసరమని, కాబట్టి మార్కెట్ యాక్సెస్ ఇనీషియేటివ్ (ఎంఏఐ) స్కీం కింద వచ్చే బడ్జెట్‌లో మరిన్ని నిధులను కేటాయించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రూ.5,000 కోట్ల కార్పస్‌తో దేశవ్యాప్తంగా ఓ 50 జిల్లాల్లో పైలట్ ప్రాతిపదికన ఓ పథకాన్ని ప్రకటించేందుకున్న వీలును పరిశీలించవచ్చని కూడా కేంద్రానికి సలహా ఇచ్చారు. ఇదిలావుంటే ఉత్పాదక ప్రక్రియల్లో పర్యావరణహిత ఇంధనాన్ని వాడేందుకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను కల్పించేందుకున్న అవకాశాలను పరిశీలించాలని ప్రభుత్వాన్ని స్టార్టప్ సంస్థ డబ్ల్యువోసీఈ వ్యవస్థాపక డైరెక్టర్ అనుప్ గార్గ్ కోరారు. గ్రీన్ టెక్నాలజీల్లో పెట్టుబడుల కోసం రాయితీ రుణాలను అందిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు.



# రిపబ్లిక్ డే అంటే వేడుకలేనా?




పాఠకులకు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు. స్వాతంత్ర్య దినోత్సవానికి ఒక గంభీరత ఉంటుంది. మనం అనుభవిస్తున్న స్వతంత్రం లక్షల మంది సమరయోధుల త్యాగాల ఫలితం. అందువల్ల ఆ రోజు వారి త్యాగాలను స్మరించుకోవడం సమంజసం గనుక పంద్రాగస్టు నాడు అట్టహాసం అనేది కనిపించదు. రిపబ్లిక్ డే వేరు. ఇది మనం ఒక స్వతంత్ర జాతిగా సాధించిన ప్రగతిని ప్రపంచానికి గర్వంగా చాటిచెప్పే సందర్భం. అందుకే గణతంత్ర దినోత్సవాన్ని మనం అట్టహాసంగా జరుపుకోవటం ఆనవాయితీగా వస్తున్నది. ఇది అందరికీ తెలిసిందే. నేటికి మనం రిపబ్లిక్‌గా అవతరించి 75 వసంతాలు గడుస్తున్న వేళ సంబురాలు జరుపుకోవటంతో పాటుగా సమాలోచన చేయాల్సిన అవసరాన్ని కూడా గుర్తించాలి. పండుగ అంటే కొత్త బట్టలు ధరించటం, మంచి భోజనం చేయటమే మనకు తెలిసిన ఆచారం. రిపబ్లిక్ డేను అలా చూడం. అంతవరకు బాగానే ఉన్నది. కానీ, ఎలా చూడాలి అనేదే ప్రతి పౌరుడు తనని తాను ప్రశ్నించుకోవాల్సిన సమయం, సందర్భం.

వేల సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన మన దేశం రాజులు, రాణుల పాలనకు స్వస్తి పలికి ప్రజాస్వామ్యబద్ధమైన, రాజ్యాంగ పాలన ఏర్పాటు చేసుకున్న రోజు రిపబ్లిక్ డే. అంటే మనం సుదీర్ఘ సమాలోచన చేసి రాసుకున్న రాజ్యాంగం 1950 జనవరి 26 నుంచి అమలులోకి వచ్చింది. ఆరోజును ఏటా రిపబ్లిక్ దినోత్సవంగా జరుపుకోవటం ఆనవాయితీగా వస్తున్నది. కానీ, రిపబ్లిక్ డే అంటే మన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు అన్న విషయాన్ని పూర్తిగా మర్చిపోయినట్టున్నాం. రిపబ్లిక్ డే నాడు జరిగే వేడుకల్లో రాజ్యాంగం ప్రస్తావన మనకు కనిపించదు. మన దేశంలో నిరక్షరాస్యులు ఎక్కువగా ఉండటం, అక్షర జ్ఞానం లేనివారికి రాజ్యాంగంపై అవగాహన లేకపోవటంలో ఆశ్చర్యం ఏమీ లేదు. కానీ, విద్యావంతులు, మేధావులు కూడా రిపబ్లిక్ డే నాడు రాజ్యాంగం గురించి ఆలోచించరు. ఇది శోచనీయ పరిణామం. పైగా ఒక సెలవు దినంగా చూస్తారు. ఈ ఏడాది వరసగా మూడు రోజులు సెలవులు వస్తున్నాయి. ఇంకేం! జాలీ టైం అనుకుంటారు. కానీ, రిపబ్లిక్ డే నాడు మన తలపులు ఏవిధంగా ఉండాలి? అదొక బాధ్యతాయుతమైన రోజు.వేల సంవత్సరాల మహోన్నతమైన చరిత్ర గల ఈ భారత భూమిని విదేశీ దాస్య శృంఖలాల నుంచి విముక్తి కలిగించటం కోసం అష్టకష్టాలు పడ్డారు మన స్వాతంత్ర్య సమరయోధులు. స్వతంత్రం వచ్చిన తర్వాత మన దేశం ఏ విధంగా ఉండాలి అన్న విషయంలో వారికి కొన్ని ఆశలు, ఆశయాలు ఉండేవి. ఆ ఆశలు, ఆశయాలు అమలు చేసి ఒక నవ సమాజాన్ని, సమ సమాజాన్ని స్థాపించే ఆలోచనలను విస్తృతంగా చర్చించిన తర్వాత క్రోడీకరించి స్వతంత్ర జాతిగా మనం ఎటు పయనించాలో దశ, దిశా నిర్దేశం చేయటం కోసం ఏర్పాటు చేసుకున్న ఒక పవిత్ర ఒప్పందం మన రాజ్యాంగం. ఇది కేవలం ఒక పుస్తకం కాదు. కోట్లాది మంది భారతీయుల కలల సౌధం.వందల ఏండ్లు పరాయి పాలనలో మగ్గిన ప్రజల ఆశలను, ఆశయాలను ఏ విధంగా ఆచరణలోకి తీసుకురావాలి, ఏ విధమైన సమాజాన్ని పునర్నిర్మించుకోవాలి అనే దానికోసం విపులమైన సూత్రాలు, సిద్ధాంతాలు ప్రతిబింబించే పవిత్ర గ్రంథం మన రాజ్యాంగం. ఆ పవిత్ర గ్రంథంలో అధికరణాల రూపంలో పొందుపరచుకున్న ఆశయాలు, ఆదర్శాలు ఏ మేరకు అమల్లోకి వచ్చాయి? ఆ ఆశయాల సాధన కోసం మనం ఇంకా ఎంత దూరం ప్రయాణించాలి? తదితర విషయాలను సమీక్షించుకోవాల్సిన సందర్భమే రిపబ్లిక్ డే.కానీ, ఈ ప్రశ్నలు ఎంతమంది పౌరుల మదిలో మెదులుతున్నాయి? ఆశించిన విధంగా మనం ప్రగతిని సాధించలేకపోయామన్న చేదు వాస్తవం ఆవేదన ఎంతమంది పౌరులను వేధిస్తున్నది? ఈ ఆలోచనలు ఎంతమంది పౌరుల మదిలో మెదులుతున్నాయని ప్రశ్నించుకుంటే మనకు దొరికే సమాధానం నిరాశాజనకమే! ఒక జాతిగా ఎందుకు మనం ఇంత నిర్లిప్త ధోరణికి అలవాటు పడ్డాం? మనకి ఆత్మస్థైర్యం నశించిందా? ఇంతకు మించి మనం ఏమీ చేయలేమన్న రాజీ ధోరణికి వచ్చామా? ప్రపంచంలో అనేక రంగాల్లో మన స్థానం ఏంటి? ఎంతమంది ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు? ఎంతమంది నెత్తిన నీడ లేకుండా బతుకుతున్నారు? ఎంత మంది కనీస ఆరోగ్య సౌకర్యానికి దూరంగా ఉన్నారు? నేడు కోట్ల మంది భారతీయులు కనీస అవసరాలు తీర్చుకునే స్థితిలో లేరు.

# ఇజ్రాయెల్‌కు మన కార్మికులా?

యుద్ధంతో అతలాకుతలమవుతున్న ఇజ్రాయెల్‌కు వేలాది మంది భారతీయ కార్మికులు ఉపాధి కోసం వలసపోతున్నారు. మన దేశంలో ఉపాధి అవకాశాలు లేక, ముఖ్యంగా ఉత్తరాది నుంచి ఈ వలసలు ఎక్కువగా ఉన్నాయి. తాజాగా జనవరి 16న రోహ్‌తక్‌లో రిక్రూట్‌మెంట్ డ్రైవ్ జరిగింది. అంతకుముందు 2023 డిసెంబర్‌లో హర్యానా, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలు నోటిఫికేషన్లు విడుదల చేశాయి. ఇజ్రాయెల్‌లో కార్పెంటర్లు, ఐరన్ బెండర్లు, సిరామిక్ టైల్స్ ఫిక్స్ చేయడం తదితర పనులు చేసే 10 వేల మంది అసంఘటిత రంగ కార్మికులు కావాలంటూ హర్యానా ప్రభుత్వం ప్రకటన వెలువరించింది. గాజాతో ఇజ్రాయెల్ యుద్ధం జరుగుతున్న తరుణంలో ఈ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ జరుగుతున్న విషయాన్ని మర్చిపోవద్దు. నాలుగు నెలలుగా సాగుతున్న ఈ పోరులో ఇప్పటికే 25 వేల మందికిపైగా పౌరులు, సైనికులు మరణించారు. ఈ పరిస్థితుల్లో అక్కడికి భారతీయ కార్మికులు వెళ్లడం ఆందోళనకరం. కర్మాగారాలు, నిర్మాణ స్థలాలు, దవాఖానల్లో పనిచేస్తున్న పాలస్తీనా కార్మికుల స్థానాలను భారతీయులతో భర్తీ చేయాలని ఇజ్రాయెల్ చూస్తున్నది. ఈ విధానంలో భాగంగా 2023 మేలో 42 వేల మంది భారతీయ కార్మికులను రిక్రూట్ చేసుకునేలా కేంద్ర ప్రభుత్వంతో ఇజ్రాయెల్ ఒప్పందం చేసుకున్నది. అయితే యుద్ధం కారణంగా ఈ ఒప్పందం అమలు తాత్కాలికంగా నిలిచిపోయింది. రిక్రూట్ అవుతున్న కార్మికులకు వారి పని ఏమిటి? వారి భద్రత ఏమిటనే అంశాలపై ఎటువంటి సమాచారం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా దీనిపై స్పందించడం లేదు. కానీ, నైపుణ్య శిక్షణ పేరిట నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఒక్కో కార్మికుడి నుంచి రూ.10 వేలు వసూలు చేస్తున్నట్టు సమాచారం.



ఈ విషయమై హర్యానా కార్మిక మంత్రి స్పందించడానికి నిరాకరించారు. రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి కార్మికుల వలసలను పర్యవేక్షిస్తున్న కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖదే బాధ్యత అని చెప్తూ ఆయన చేతులెత్తేశారు. కార్మికుల భద్రతకు ఎవరు బాధ్యత వహిస్తారనే విషయం గురించి విదేశీ వ్యవహారాల శాఖ నుంచి ఎటువంటి ప్రకటన వెలువడలేదు. అధికారులు, కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ, రాష్ట్ర ప్రభుత్వాల ఏజెన్సీలు కార్మికుల భద్రతకు జవాబుదారీగా లేకపోవడం తీవ్ర ఆందోళనకరం. అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, ఈ నియామకాలను నిలిపివేయాలని పలు కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. యుద్ధం నేపథ్యంలో కార్మికులను పంపడం వారి ప్రాణాలతో చెలగాటమాడటమే అవుతుంది.

# కాంగ్రెస్ ఓడిపోయాకే బీసీలకు రిజర్వేషన్లు

దేశంలో అతిపెద్ద హిందీ రాష్ట్రాలు ఉత్తరప్రదేశ్, బీహార్‌లో కుల రాజకీయాలు ఎక్కువ అని, అక్కడ మొదటి నుంచి రిజర్వేషన్లు ఉండేవని, వాటి కారణంగానే అక్కడి కులాల మధ్య కుమ్ములాటలు ఎక్కువనే అభిప్రాయం దక్షిణాదిలో ఉన్నది. కానీ, నిజానికి ఎమర్జెన్సీ అనంతరం 1977లో జరిగిన లోక్‌సభతో పాటు అనేక ఉత్తరాది రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం చవిచూశాకే హిందీ రాష్ట్రాల్లో ఇతర వెనుకబడిన వర్గాలకు (ఓబీసీ) రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో సీట్ల రిజర్వేషన్ అమలు కావడం మొదలైందంటే ఇప్పటి తరం ఆశ్చర్యపోకతప్పదు.బీహార్ మాజీ ముఖ్యమంత్రి జననాయక్ కర్పూరీ ఠాకూర్‌కు తాజాగా కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారం ప్రకటించగానే ఉత్తరాదిలో ఓబీసీ కోటా అమలు, రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనలు ఎలా జరిగాయనే విషయాలను రాజకీయ పరిశీలకులు గుర్తుచేసుకుంటున్నారు. పూర్వపు మద్రాస్ ప్రెసిడెన్సీలో జస్టిస్ పార్టీ హయాంలోనే బ్రాహ్మణేతర కులాల వారికి రిజర్వేషన్ల అమలు దాదాపు నూరేండ్ల క్రితమే మొదలైంది. మైసూరు వంటి స్వదేశీ సంస్థానాల్లో కూడా సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన కులాలకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో కోటా ప్రవేశపెట్టారు.

ప్రస్తుత మహారాష్ట్రలో అంతర్భాగమైన పూర్వపు కొల్హాపూర్ సంస్థానంలో అయితే 1902లోనే రిజర్వేషన్లు అమల్లోకి వచ్చాయి. స్వాతంత్ర్యం వచ్చాక కూడా మద్రాసు, మైసూరు, ఆంధ్రప్రదేశ్ వంటి దక్షిణాది రాష్ట్రాలు, సంస్థానాల్లో ఎస్సీ, ఎస్టీలతో పాటు రాష్ట్ర స్థాయిలో ఓబీసీల కోటాను కట్టుదిట్టంగా అమలు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో ఎస్సీలు, ఎస్టీ కోటాల అమలు నిబంధనలను రాజ్యాంగంలోనే పొందుపరచగా, ఓబీసీల కోటాలకు అవకాశమిచ్చే కొన్ని అధికరణాలను భారత సంవిధానంలో చేర్చారు. కానీ, ఓబీసీ కోటా అమలు మాత్రం కేంద్రంలో, అన్ని రాష్ట్రాల్లో వెంటనే ప్రారంభించలేదు.

కాకా కాలేల్కర్ కమిషన్ నివేదిక

ప్రముఖ సోషలిస్టు నేత రామ్ మనోహర్ లోహియా వంటి ప్రతిపక్ష నేతల ఒత్తిడి ఫలితంగా రాజ్యాంగంలోని 340 అధికరణం ప్రకారం వెనుకబడిన కులాల కమిషన్‌ను 1953లో నెహ్రూ సర్కార్ నియమించింది. బీసీల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించాలని కోరుతూ సంఘ సంస్కర్త కాకా కాలేల్కర్ అధ్యక్షతన మొదటి బీసీ కమిషన్‌ను కేంద్రం ఏర్పాటు చేసింది. రెండేండ్ల అధ్యయనం తర్వాత 1955 మార్చి 30న కాలేల్కర్ కమిషన్ బీసీల అభ్యున్నతికి చేపట్టాల్సిన సిఫారసులతో కూడిన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. కానీ, కమిషన్ నివేదికపై చర్చల పేరుతో నెహ్రూ సర్కారు దాన్ని పక్కనబెట్టింది. ఆరేండ్ల తర్వాత 1961లో ఈ నివేదికను కేంద్రం తిరస్కరించింది. కులాన్ని ప్రాతిపదికగా తీసుకుని కాలేల్కర్ కమిషన్ వెనుకబడిన తరగతులను గుర్తించి, నివేదిక రూపొందించిన కారణంగా దాన్ని తోసిపుచ్చుతున్నట్టు ప్రకటించింది.ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీలకు రిజర్వేషన్లను అమలు చేసే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించినప్పటికీ నెహ్రూ సర్కారు దాన్ని విస్మరించడాన్ని లోహియా తీవ్రంగా తప్పుబట్టారు. ఈ అంశంపై జీవితాంతం రాజకీయ పోరు చేశారు లోహియా. కాలేల్కర్ కమిషన్ నివేదికను తిరస్కరించడంతో ప్రభుత్వంపై వెల్లువెత్తిన నిరసనను నెహ్రూ సర్కార్ తెలివిగా తప్పించుకోవాలని చూసింది. ఓబీసీ రిజర్వేషన్ల అమలు అంశాన్ని రాష్ట్రాల నిర్ణయాధికారానికే వదిలివేసింది.వెనుకబడిన వర్గాలకు కోటాను రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరిస్తే వాటిని ఆయా రాష్ట్రాల ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థలకే పరిమితం చేసే స్వేచ్ఛను కేంద్రం ఇచ్చింది. ఇలా బీసీ కోటాల అమలు వ్యవహారాన్ని పూర్తిగా రాష్ట్రాల విచక్షణకే వదిలేసింది. ఫలితంగా యూపీ, బీహార్ వంటి అనేక ఉత్తరాది రాష్ట్రాల్లో బీసీల కోటా 1977 వరకు అమలుకు నోచుకోలేదు. సార్వత్రిక ఎన్నికల్లో ఇందిరాగాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ ఓడిపోయిన మూడు నెలలకు అనేక హిందీ రాష్ట్రాల ఎన్నికల్లోనూ ఆ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. సోషలిస్టు నేపథ్యం ఉన్న పలువురు నాయకులు జనతా ప్రభుత్వంలో కేంద్ర మంత్రులయ్యారు. యూపీ, బీహార్ రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు, మంత్రులయ్యారు.బీసీ కోటా అమలు చేసిన తొలి సీఎంలు 1977లో లోహియా శిష్యులు, సోషలిస్టు నేపథ్యం ఉన్న నేతలు కర్పూరీ ఠాకూర్, రామ్‌నరేశ్ యాదవ్ వరుసగా బీహార్, యూపీ ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఓబీసీలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టడానికి చర్యలు తీసుకున్నారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ కమిషన్లను నియమించాయి. కమిషన్ల నివేదికల ఆధారంగా బీసీ కులాల జాబితాలు రూపొందాయి. వాటి ప్రకారం.. ఆయా రాష్ట్రాల్లో బీసీలకు రిజర్వేషన్లు అమల్లోకి వచ్చాయి.దేశంలో ఈ ఘనత సాధించిన మొదటి ముఖ్యమంత్రులుగా ఠాకూర్, యాదవ్ చరిత్రకెక్కారు. 1977లో ముంగేరీ లాల్ అధ్యక్షతన బీసీ కమిషన్‌ను కర్పూరీ నియమించగా, అది 1978లో నివేదిక సమర్పించింది. అదే ఏడాది నవంబర్‌లో బీసీలను నాలుగు క్యాటగిరీలుగా విభజించి వారికి 26 శాతం కోటా ప్రవేశపెట్టారు కర్పూరీ. బీహార్‌లో కేవలం 1.6 శాతం జనాభా ఉన్న సామాజికవర్గంలో జన్మించిన కర్పూరీ తీసుకున్న రిజర్వేషన్ల నిర్ణయానికి వ్యతిరేకంగా అగ్రవర్ణాల నుంచి తీవ్ర నిరసనలు, ఆందోళనలు ఎదురయ్యాయి.అయినా ఆయన వెనక్కి తగ్గలేదు. ఆయన సామాజికవర్గాన్ని కించపరిచేలా కొందరు దుర్భాషలాడారు. అగ్రవర్ణాల ఆధిపత్యం కొనసాగే యూపీ, బీహార్‌లో ఓబీసీ కోటా ప్రవేశపెట్టిన రామ్‌నరేశ్ యాదవ్, కర్పూరీ ఠాకూర్ రెండేండ్లకే ముఖ్యమంత్రి పదవులను కోల్పోయారు. సైద్ధాంతిక నిబద్ధత, నిజాయితీ కలిగిన కర్పూరీ సామాజిక న్యాయం కోసం, బీసీ సాధికారతకు పాటుపడిన లోహియా తర్వాత గొప్ప స్ఫూర్తి ప్రదాతగా చరిత్రలో నిలిచిపోయారు.

ఓబీసీలను విస్మరించినందుకే కాంగ్రెస్ కనుమరుగు



యూపీ, బీహార్ వంటి హిందీ రాష్ట్రాల్లో ఓబీసీలకు సర్కారీ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో కోటా అమలు చేయకుండా కాంగ్రెస్ నాయకత్వం కాలక్షేపం చేసింది. ఈ కారణంగానే గత నాలుగున్నర దశాబ్దాలుగా (1989 నుంచి) ఆయా రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఉనికిని కోల్పోయింది. నెహ్రూ-గాంధీ కుటుంబానికి సొంత రాష్ట్రంగా పేర్కొనే యూపీలో 2019 సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం 80 లోక్‌సభ స్థానాలకు గానూ ఒకే ఒక్క సీటుకే పరిమితమైంది. బీహార్‌లోనూ హస్తం పార్టీకి దక్కింది ఒక్క స్థానమే.కాంగ్రెస్ విస్మరించినందుకే సమాజ్‌వాదీ, ఆర్జేడీ, జేడీయూ వంటి జనతా పరివార్ పార్టీలను, బీఎస్పీ వంటి అంబేద్కర్ సిద్ధాంతాలపై ఆధారపడిన పార్టీలను ఓబీసీలు ఆదరిస్తున్నారు. పోనీ, అగ్రవర్ణాలు కాంగ్రెస్ వెంట ఉన్నాయా? అంటే అదీ లేదు. వారిలో అత్యధిక శాతం ప్రజలు బీజేపీకి మద్దతిస్తున్నారు. దశాబ్దాలుగా యూపీ, బీహార్ సహా అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన తప్పిదాల వల్లే ఆ పార్టీ బలం దారుణంగా పడిపోయింది.అందుకే 2014, 2019 పార్లమెంట్ ఎన్నికల్లో వరుసగా 44, 52 సీట్లకు హస్తం పార్టీ పరిమితమైంది. జనతా పార్టీ సర్కార్ అమలు చేసిన ఓబీసీ కోటాలను కాంగ్రెస్ సంపూర్ణంగా సమర్థించలేదు. అదేకాకుండా, 1990లో ప్రధాని వీపీ సింగ్ నేతృత్వంలోని నేషనల్ ఫ్రంట్ సర్కారు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు (మండల్ కోటా) కల్పిస్తూ జారీ చేసిన ఉత్తర్వును రాజీవ్ గాంధీ బాహాటంగా వ్యతిరేకించారు. 'కులగణన చేస్తాం' అని చెప్తూ రాహుల్‌గాంధీ వరుసపెట్టి యాత్రలు చేస్తున్నా ఆ పార్టీ గత రాజకీయ నేపథ్యం కారణంగానే ప్రజలు నమ్మడం లేదు. ఢిల్లీలో ఓ ప్రముఖ జర్నలిస్టుకు ఒక కాంగ్రెస్ నాయకుడు ఇటీవల చెప్పినట్టుగా ఈ సారి హస్తం వనవాసం 14 ఏండ్లకు మించిపోయేలా కనిపిస్తున్నది.

# బిర్యానీ షాదీమే అబ్దుల్లా దీవానా!

**చికెన్ బిర్యానీ, చికెన్ ఫ్రై, హరా చికెన్, చీజ్, లాల్ చికెన్, లెగ్ పీసెస్, శీక్ చికెన్, ఫిష్ ఫ్రై, పాయా, రుమాలీ రోటీ, మటన్ కా కుర్మా, పరోటా, హరీస్, దహీ, మిర్చీ కుర్మా, క్యారట్ హల్వా, షాహీకే టుక్డే, ఖుర్బానీ కా మీఠా, ఫ్రూట్ కా మీఠా, కద్దూకి ఖీర్, పాన్, కూల్ డ్రింక్, ఐస్ క్రీం.అబ్బబ్బా ఒకటా, రెండా.. ఇప్పుడు లేటెస్ట్ షాదీ, వలీమాలల్ల కనిపిస్తున్న ఐటమ్స్? సూశినోనికే 'అబ్బా..' అనిపించేటంతటి ఐటమ్స్! అన్నీ ఐటమ్స్ నూనెల ఇట్ల డైవ్ గొడ్తుంటయి. బావర్చీ ఖానా నిండా అండలే అండలు. ఏది తినాల్నో అర్థం గాదు. డైలమా! కన్ఫ్యూజన్! గిది టేస్ట్ సూద్దామా? గది టేస్ట్ సూద్దామా? అనుకొని అదొకటి, ఇదొకటి కడుపుల వడేస్తుంటే ఆయింత కడుపు నిండిపోతది. ఏదీ కుతారా తిన్నంత ఫీలింగ్ ఉండది. తిండి కాడ ఎసుంటి ఆంక్షలు పెట్టొద్దు.. ఎవరిష్టం వచ్చింది ఆల్లు తింటరు. అయితే ఆ తినే తిండి మన ఆరోగ్యానికి ఎంతవరకు మంచిది అనేది గూడ లెక్కలకు వస్తది కదా!**

ఒకోల్లను జూశి ఇంకోల్లు పోటీలు వడ్డట్టు రకరకాల ఐటమ్లతోని శుభకార్యాలను ఐటెం సాంగ్స్ ఈవెంట్స్ లెక్క జేసి పారేస్తున్నరు. వెయ్యి అవద్దాలు ఆడి సంబంధాలు ఎట్ల కాయం జేసుకుంటున్నరో ఆ లెక్కనే వంద అప్పులైనా జేసి పెండ్లి, వలీమాలు మా ఘనంగా జేసుకుంటున్నరు. కంటికి ఇంపుగ కనిపిచ్చే లెక్కలేనన్ని ఐటమ్స్. ఒక్క నాల్కెకు లెక్కకు మించిన రుచులు. తిని నెమరు వెడదామన్నట్టు మనకు లేకపాయె.. అయినా ఎగవడి ఎగవడి ఈర్‌మార్ తింటుంటం. తిన్నంక బదజ్మీ అని ఈనో తాగుడొకటి ఉంటది. శిన్న తిప్పలా.. లగ్గం వోయిన గాడిది ఇంత సుఖం యాడిది అన్నట్టు?గరీబోని బిడ్డె పెండ్లీల గూడ ఇన్నిగనం ఐటమ్స్ చెయ్యమని ఫర్మాయిష్‌లు వస్తున్నయి. తిండికే ఎటమటం పది లక్షల దాంక కర్సు అయితున్నది. ఇగ షాదీఖానా కిరాయ వేరు, ఇంకా ఇతర కర్సులు వేరు. ఎటు లేదన్నా 20 లక్షల దాంక కర్సులు జేస్తే గానీ, ఆడిబిడ్డె లేవని కాడికి వచ్చింది పరిస్థితి!అంతగనం పైసలు కర్సువెట్టి గరీబోడు బిడ్డెను లేపియ్యాలంటే శెరవోవాల్సిందేనా? పాపం పేదోడు తిండికే అలమటిస్తుండంటే.. అన్నేసి పైసలు వెట్టి బిడ్డె లగ్గం జేస్తడా? ఆ తిండి కర్సులు తప్పిస్తే శాన పైసలు మిగులువాటు అయితయి. ఏమన్నంటే తిండి కాడనే పేరెల్తది అంటరు గనీ, దాని ఎనకాల గరీబోడు ఎంత నలిగిపోతడో ఒక్క క్షణం ఆలోచించరు? కొందరు వరకట్నం తీసుకోకుండా పిల్లను చేసుకుంటున్నరు. మరికొందరు ఎదురుకట్నం ఇచ్చి మరీ పెండ్లి చేసుకుంటున్నరు. కనీ తిండి కాడ మాత్రం అస్సలు ఫరక్ రానిస్తలేరు.ఇంకొందరైతే పోష్ కల్చర్‌కు కట్టు బానిసలు అయినట్టు జరజరంత తినుకుంట అటు పారేస్తుంటరు. టేబుల్ మీద సగం సగం సుతారంగ తిని పారేస్తున్న ఆ అన్నాన్ని జూశి శిన్న కలకలగాదు. అయ్యో లగ్గాలల్ల ఎంత ఫుడ్డు వేస్టు జేస్తున్నరో గదా? ఎన్కటికి మంచి ఉప్పూకారం తిన్నోల్లకు గా వంటలు అస్సలు రుచించయి. కడుపులనేమో ఆకలి. ఏదో ఒకటి లోపల పారేసి నింపుకొని ఆకలి మంట మీద సప్పున లీల్లు గుమ్మరిచ్చుకునాలె అనకుంటరు. రుచి అందుతదేమోనని దన్కాంచి మద్కవెడ్తుంటరు కొందరు బేగానేకి షాదీమే అబ్దుల్లా దివానా అసుంటోళ్లు.. ఒక్కదాంట్ల గూడ నో ఉప్పూ, నో కారం! అంతా సప్పసప్పగ! ఏదో షుగర్ పేషెంట్లు తినే తిండి లెక్క?ఇది అప్పులపాలైన పిల్లోల్ల తంతు అయితే.. పిలగానోళ్లు ఇంకో రెండాకులు ఎక్వ సదివినట్టు కట్నం పైసలను ఆయింత అటే ముట్టజెప్పినట్టు ఐటమ్లతోని షాదీఖానాల ధూం మచాయిస్తరు. నో కాంప్రమైజ్.. వీళ్లకన్నా ఇంకో రెండు మూడు ఐటమ్స్ ఎక్కువే ఉండేటట్టు సూసుకుంటరాయె. మీదికెల్లి పుదీనా హార్లు, బ్యాండ్‌మేళాల నాగిని డ్యాన్సులు అబ్బబ్బా.. శెప్పతరం గాని తంతులు? ఏందో ఈ ఆర్భాటపు పెండ్లీలు? ఉన్నోనికి ఉట్ల పండుగ.. లేనోనికి అప్పుల పండుగ అన్నట్టే ఉంటున్నయి. సాదాసీదా అనే పదం అన్నిట్ల ఐప్లె అయితది గనీ, లగ్గాలు, రిసెప్షన్లకు మాత్రం అస్సలు ఐప్లె గాదు! ఎందుకంటే అక్కడనే గదా మనిషి తన షాన్‌తనం ప్రదర్శిచ్చేది?చిన్నప్పుడు పెండ్లీలకు పోతే ఉంటుండే మజా.. ఇంటికచ్చినంక గూడ ఇంకా చేతి వేళ్లను నోట్లేసుకొని కంకుతుంటిరి? ఇప్పుడట్ల ఎవరన్న జేస్తున్నరా? మస్తు గుంజినంరా నాయినా.. మంచి బువ్వ వెట్టిండు. వాని కడుపు సల్లగుండ. తుర్కోళ్లు మస్తు మజాగ వండుతరు అని ఎవలన్న యాజ్జేస్తున్నరా? ఇప్పటి ఫంక్షన్ తిండ్లకు తుర్కోళ్ల పేరు వెట్టే సాహసం జేస్తరా? ఎటు వోయినయి ఆ పాత లగ్గం తిండ్లు?బగారన్నం, మటన్ కూర, దాల్చ, డబల్ కా మీఠా.. వహ్ ఏం రుచి అది. నైంటీస్ వరకు లగ్గాలల్ల గా బగారన్నం, దాల్చలే రాజ్యాలు ఏలినయి. రెండు మూడు అండలు దిగుతుండె. దాల్చల ఆనెక్కాయలు, మటన్ బోటీ ఉంటది. ఎర్రటి దస్తర్ ఖాన్ మీద తెల్లటి గిన్నెలు వెట్టి దాని మీద ముష్కాబ్‌లల్ల బగారన్నం, కూర గిన్నెలల్ల దాల్చ, మటన్ కూర, డబల్ కా మీఠా లేదా మీఠా ఖానా వెడ్తుండె. ఇప్పటి లెక్క ఎడ్లోలె లిలవడో, కాలు మీద కాలు ఏసుకొని కూసుండో తినకుంట, నేల మీద సక్లంముక్లం కూసుండి తింటుండ్రి గదా. అట్ల గా బగారన్నాన్ని గిన్నెల వెట్టుకొని అన్లకు మటన్ కూర, దాల్చ ఏసుకొని బుక్కలు తింటుంటే నా సామిరంగా ఉంటది మజా. గా మజా ఎటువోయిందోనని గిప్పుడు దుర్బిన్ వెట్టి లెంకునే రోజులు అచ్చి కాలవడ్డయి కదా?ఘుమఘుమలాడే ఆ వాసన ఎంత కమ్మగ అనిపిస్తది. 'కడుపులు కడుక్కున్నం' అని అంటరు గదా అట్ల ఇప్పుడెవలన్న గీ పోష్ ఫంక్షన్లల్ల మెక్కుతున్నరా? డౌటే? కడుపు నిండ తిని బ్రేవ్ మని త్రేన్చే తిండి కాదు గదా ఇది. తిన్నంక కడుపుల లొడలొడ అని దేవకపోతే అదే పదివేలు. బగ్గ దిష్టి తలిగిన బేకొట్ల లెక్క వస్తే మాత్రం.. ఆ పెండ్లికి ఎందుకెళ్లిన్రా నాయినా.. అనే ఇరిటేటింగ్ ఫీలింగ్ కలగకమానదు. గ్యార్మీ పండుగప్పుడు మాత్రమే కొందరు గా బగారా, దాల్చ చేస్తున్న దాఖలాలు కానస్తున్నయి. అవిటిలల్ల గూడ బిర్యానీ చేసి మస్తుగ అప్‌డేట్ అయితున్నరు నయా జమానా మనుషులు!చేయి కడుక్కొని ఆ పోష్ కల్చర్‌ను అలవాటు చేసుకుందాం అని బీరాలుపోతున్న వాళ్ల నడుమ నుంచి అవుతలవడ్డడు బీరిపోయిన అబ్దుల్లా. ఫంక్షన్‌హాలు బయట కొంతమంది ముష్టోళ్లున్నరు. ఇప్పుడేం లేదు ఫంక్షన్ అంతా అయిపోయినంక రండ్రి అని పెండ్లికి అచ్చిన ఒగ సుట్టపాయిన వాళ్లను ఈగలను అదిలిచ్చినట్టు అదిలిచ్చుకుంట గదిరిస్తున్నడు. వాళ్లను సూడంగనే అబ్దుల్లాకు పాపం అనిపిచ్చింది. మనసు మెరమెర అన్నది. పెండ్లికి వచ్చినోళ్లల్ల వీళ్లంత ఆకలైతే ఎవరికీ అయితలేదు. ఆకలికి



అసలుసిసలైన రూపాలు వీళ్లు. ఆకలైనోనికే గదా ముందుగాల్ల పట్టెడు బువ్వ పెట్టాలె. గీ పెండ్లికచ్చినోళ్లల్ల ఏ ఒక్కరు గూడ తృప్తిగ త్రేన్చినట్టు అనిపియ్యలేదు. ఆకలైనోడి కడుపు నిండినప్పుడు ఉండే తృప్తి గదా ఆ లగ్గానికి వన్నె తెచ్చేది, అల్లా ఖుష్ అయ్యేది.గప్పుడే అబ్దుల్లా ఒక నిర్ణయానికచ్చిండు. నా లగ్గం గిన అయితే ఇంట్ల కొట్లాడి మరీ బగారన్నం, దాల్చ జేపిచ్చి ముందుగాల్ల ఇట్ల ఆకలైనోళ్లకే బువ్వ వెడ్త హా.. అని గట్టిగ నిర్ణయించుకున్నడు.'గా బగారన్నం, దాల్చ గిప్పుడెవలు జేస్తున్నరు? చికెన్ బిర్యానీ రోజుల్ల ఉన్నం మనం అప్‌డేట్ గావాలె. పాత పురాణం లెక్క గా బగారన్నం, దాల్చ పిచ్చి వట్టుకుంది ఏందిరా నీకు' అని అంటే మాత్రం నాకు లగ్గమద్దు ఏమద్దు అని లైఫ్ లాంగ్ లగ్గమే జేసుకోకుంట ఒంటిగుండిపోత అని మనసుల గట్టిగ అనుకున్న అబ్దుల్లా 'ఓల్డ్ ఈజ్ గోల్డ్' అనే రివాజును షురు జెయ్యాలనుకుంట ఇంటికి వోయిండు. టేబుల్ మీద వెయిటర్లు దన్కాంచి ఐటెమ్లు ఎన్క ఐటెమ్లు పెడుతున్నరు. అవిటిని జూశి అబ్దుల్లాకు మొకం తింపింది. కడుపుల కసబిస అన్నది. ఇకారం అస్తున్నది. అట్లనే నిలువు నిస్తారం లేశిండు. అక్కడ ఏం తినకుంటనే ఒసోస అనుకుంట ఇంటికచ్చిండు. గిన్నెల తెల్ల బువ్వ వెట్టుకొని కారం, నూనె, ఇంత అల్లమెల్లిగడ్డను కలుపుకొని నోటికి కారం తగిలెటట్టు తిని తృప్తిగ బేకోట్ తీశిండు.

# భారతరత్న కర్పూరీ ఠాకూర్

**అట్టడుగు వర్గాల నుంచి వచ్చి అత్యున్నత స్థాయికి ఎదిగిన కర్పూరీ ఠాకూర్‌కు కేంద్ర ప్రభుత్వం ఆలస్యంగానైనా దేశంలోని అత్యున్నత పురస్కారమైన 'భారతరత్న' ప్రకటించడం ముదావహం. సోషలిస్టు నేతల్లో మొదటి కాంగ్రెసేతర బీహార్ ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించిన కర్పూరీ ఠాకూర్ స్థానం విశిష్టమైంది. రాజనీతిజ్ఞుడిగా, పరిపాలనాదక్షుడిగా, మచ్చలేని వ్యక్తిగా పేరుపొందిన ఆయన హయాంలోనే బీహార్‌లో ఓబీసీ రిజర్వేషన్లు మొట్టమొదటిసారిగా అమల్లోకి వచ్చాయి. ఆయన అమలు చేసిన విధానం తర్వాతి కాలంలో 'కర్పూరీ ఠాకూర్ ఫార్ములా'గా ప్రసిద్ధి పొందింది. 'జననాయక్' అనే ప్రజాబిరుదు ఆయన ఇంటిపేరుగా మారింది. బీహార్ నుంచి జాతీయ నేతలుగా ఎదిగిన నితీశ్ కుమార్, లాలూప్రసాద్ యాదవ్ తదితరులకు కర్పూరీ రాజకీయ గురువు కావడం విశేషం.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రస్తుత తరుణంలో ఆ మహానేతకు పురస్కారాన్ని ప్రకటించడంపై ఓ వైపు ఊహాగానాలు సాగుతున్నాయి. ఆయన వారసత్వాన్ని సొంతం చేసుకునేందుకు బీహార్‌లోని కీలక పార్టీలు పోటీ పడుతుండటం గమనార్హం. బీహార్‌లోని అత్యంత వెనుకబడిన (ఈబీసీ) నాయీ సామాజికవర్గానికి చెందిన కర్పూరీకి ఎన్నికలు**




**సమీపిస్తున్న వేళ అవార్డు ప్రకటించడం అనేది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం కావడంలో విశేషం ఏమీ లేదు. ఇటీవల బీహార్‌లో జరిపిన కులగణనలో ఏయే వర్గాల వాటా ఎంతో తేలిపోయింది.**

బీహార్ జనాభాలో ఈబీసీలు 36 శాతం పైగా ఉంటారు. ఇది ఏకైక, అతిపెద్ద సామాజికవర్గాల సమూహంగా ఉన్నది. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో వీరి ఓట్లు అత్యంత కీలకమని చెప్పాల్సిన పని లేదు. బీహార్ పాలక కూటమిలోని జేడీయూ, ఆర్జేడీ, విపక్ష బీజేపీ ఈ వర్గం ఓట్ల కోసం పావులు కదుపుతున్నాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవార్డు ప్రకటించిన దరిమిలా బీహార్ పాలక కూటమిలోని రెండు జనతా పరివార్ పార్టీలు (జేడీయూ, ఆర్జేడీ) పాట్నాలో విడివిడిగా సభలు పెట్టి సందడి చేశాయి. బీజేపీ కూడా ఓ సభ ఏర్పాటు చేసి ఆ రెండు పార్టీల నాయకులపై విమర్శలు చేయడం కొంత ఎబ్బెట్టుగానే ఉందని చెప్పకతప్పదు.ఏదిఏమైనప్పటికీ శతజయంతి సంవత్సరంలో, అదీ దివంగతులైన 35 ఏండ్ల తర్వాత కూడా బీహార్ రాజకీయాల్లో కర్పూరీ ఠాకూర్ ప్రాధాన్యం ఏమాత్రం తగ్గకపోవడం గమనార్హం. అణచివేతకు, దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించిన 'జననాయక్' సామాజిక న్యాయం కోసం అలుపులేని పోరాటం చేశారు. కాంగ్రెస్ హయాంలో హిందీ రాష్ట్రాల్లో అమలుకు నోచుకోని రిజర్వేషన్లకు మోక్షం కల్పించి పథనిర్దేశకుడిగా నిలిచారు. రెండుసార్లు ముఖ్యమంత్రి పదవి నిర్వహించినా మచ్చలేని నేతగా మిగిలిపోయారు. సమాజంలోని అణగారిన, అట్టడుగు వర్గాల ప్రజల కోసం నిరంతరం తపించారాయన. అభివృద్ధికి ఆమడదూరంలో ఉండిపోయిన వర్గాలకు దామాషా ప్రకారం చిత్తశుద్ధితో రిజర్వేషన్లు కల్పించడమే కర్పూరీ ఠాకూర్ స్మృతికి నిజమైన నివాళి అవుతుంది.

# మహా వివాదానికి ముగింపు!

**జన్మభూమి అయోధ్యలో రామ్‌లల్లా 'విరాజ్‌మాన్' కావడం దేశ ప్రజలందరికీ పెద్దపండుగ. ముఖ్యంగా రామభక్తులు, హిందువుల్లో ఉత్సాహం మిన్నంటుతున్నది. దేశవ్యాప్తంగా ఊరూరా రామోత్సవాలు అంగరంగ వైభవంగా జరగడం మనం చూశాం. దేశాన్ని శతాబ్దాల పాటు కుదిపేసిన ఒక మహావివాదం అయోధ్యలో ఆలయ నిర్మాణంతో ఓ కొలిక్కి వచ్చినట్టయింది. అయోధ్య సమస్యకు పరిష్కారంతో దేశవ్యాప్తంగా ఇక సయోధ్య నెలకొంటుందని ఆశించడంలో తప్పులేదు. ఈ సందర్భంగా రామరాజ్యం అనే మాట పదేపదే వినిపిస్తున్నది. నిజానికి ఆ మాటను పదేపదే ఉచ్చరించిన మహాత్ముడు 'రఘుపతి రాఘవ రాజారాం.. ఈశ్వర్ అల్లా తేరేనామ్' అని ప్రార్థించేవారు. దీనినే స్ఫూర్తిగా తీసుకొని దేశపెద్దలు మతసామరస్యం బలంగా వేళ్లూనుకునేందుకు కృషి చేయాలి. రామరాజ్యం అంటే ప్రజలను చల్లగా చూసే పాలన అనే భావన ఈ దేశంలో నాటుకుపోయింది. అది నిజం కావాలని దేశం వెయ్యికండ్లతో ఎదురుచూస్తున్నది. రామునికి అయోధ్యలో ఆలయం నిర్మితమవడం అనేది కొంచెం ముందూవెనుకా జరగాల్సిన పనే. నిజానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సామరస్యంగా ఈ సమస్య ఎప్పుడో పరిష్కారం అయి ఉండాల్సింది. కానీ, కొన్ని చారిత్రక కారణాల వల్ల అది జరగలేదు. ఫలితంగా అదొక వివాదమై కూర్చున్నది. విభజన నరమేధం నేపథ్యంలో స్వాతంత్ర్యం రావడం వంటి కారణాల వల్ల ఈ సమస్యను అప్పటి పాలకులు పెద్దగా పట్టించుకోలేదు. పైగా వైషమ్యాలకు దారి తీస్తుందని కూడా వారు భావించి ఉండవచ్చు. గత 30 ఏండ్లుగా అయోధ్య వివాదం ప్రముఖంగా ముందుకురావడం, రాజకీయాల్లో నిర్ణయాత్మక అంశంగా మారడం చరిత్ర. ఇటీవల కొందరు మైనారిటీ మేధావులు అంటున్నట్టు కొద్దిలో తేలాల్సిన సమస్య సర్దుబాట్లు జరగని కారణంగా బిగదీసుకుపోయింది. మొత్తం మీద సర్వోన్నత న్యాయస్థానం జోక్యంతో సమస్య ఓ కొలిక్కి వచ్చి వివాదాల టెంటులోంచి రామచంద్రుడు బయటపడి భవ్యమైన కోవెలలోకి చేరడం అందరికీ సంతోషం కలిగించే విషయమే. బాలరాముని చల్లని చూపులు దేశానికి శాంతి, సౌభాగ్యాలు తేవాలని అందరం కోరుకుందాం. అయోధ్య ఆలయం-రామయ్య ఒక ఆధ్యాత్మిక అంశం, భక్తి భావన.**

అయితే గుడిలో రామయ్య కొలువుదీరిన వేళ అక్కడ జరిగిన ప్రసంగాల్లో రాజకీయం తొంగిచూడటం అంత సబబుగా అనిపించలేదు. ఆధ్యాత్మికం వేరు, రాజకీయం వేరు. ప్రజలు కోరుకున్నది రాముడిని, రాజకీయాలను కాదు. గుడి చుట్టూ అల్లుకున్న నినాదాలకు, వివాదాలకు కాలం చెల్లిందని అర్థం చేసుకోవాలి. అభివృద్ధిపై దృష్టి సారించి అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషిచేస్తేనే అది నిజమైన రామరాజ్యం అవుతుంది. ఇందుకు ముందుగా చేయాల్సింది దేశంలో బుసలు కొడుతున్న విద్వేషాలను పాతిపెట్టడం. మనిషిని మనిషి హింసించే అమానుషత్వాన్ని పారదోలడం. 'అన్నదమ్ముల వలెను జాతులు మతములన్నియు మెలగవలెనోయ్' అన్న కవివాక్కులు నిజం కావాల్సిన తరుణమిది. పేదలను దరిద్ర నారాయణులని దైవభావంతో చూసే సంస్కారం మనది. మానవసేవే మాధవసేవ అని నమ్మిన రోజే నిజమైన రామరాజ్యం సాకారమైనట్టు!



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA




# మాస్ జాతరకు సిద్ధం

మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్స్‌కు పెట్టింది పేరు అగ్ర దర్శకుడు బోయపాటి శ్రీను. ఉత్తమాభిరుచితో కూడిన జనరంజకమైన చిత్రాల్ని తెరకెక్కించడంతో సిద్ధహస్తుడు అగ్ర నిర్మాత అల్లు అరవింద్. వీరిద్దరిది బ్లాక్‌బస్టర్ కాంబినేషన్. తాజాగా ఈ కాంబోలో భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ రాబోతున్నది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. అల్లు అర్జున్ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ సంస్థ తెరకెక్కించిన 'సరైనోడు' (2016) చిత్రం అద్భుత విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సుదీర్ఘ విరామం తర్వాత దర్శకుడు బోయపాటి శ్రీను గీతా ఆర్ట్స్ సంస్థలో సినిమా చేయబోతుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.




# శింబు జోడీగా..

మంగళూరు సోయగం దీపికా పడుకోన్ దక్షిణాది సినిమాలపై ప్రత్యేక ఆసక్తిని కనబరుస్తున్నది. ప్రస్తుతం ప్రభాస్ 'కల్కి' చిత్రంలో నాయికగా నటిస్తున్న ఈ భామ త్వరలో ఓ తమిళ చిత్రంలో భాగం కాబోతున్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే%ొా% అగ్ర నటుడు కమల్‌హాసన్ నిర్మించబోతున్న భారీ పీరియాడిక్ చిత్రంలో శింబు కథానాయకుడిగా నటించనున్నారు. దేశింగు పెరియస్వామి దర్శకుడు. ఈ చిత్రంలో శింబు హీరో, విలన్‌గా ద్విపాత్రాభినయం చేయబోతున్నారని చెబుతున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కించబోతున్న ఈ చిత్రంలో దీపికా పడుకోన్ కథానాయికగా నటించనుందనే వార్తలొస్తున్నాయి. కథలోని కొత్తదనం నచ్చడంతో దీపికా పడుకోన్ ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తిగా ఉందని అంటున్నారు. మరో నాయికగా కీర్తి సురేష్ నటించనుందని తెలుస్తున్నది. సుదీర్ఘ విరామం తర్వాత దీపికా పడుకోన్ తమిళ ఇండస్ట్రీలోకి రీ ఎంట్రీ ఇవ్వనుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సినిమా ఫస్ట్‌లుక్, టైటిల్‌ను ఫిబ్రవరి మూడో వారంలో విడుదల చేయబోతున్నారు.

# బ్యాగీ ప్యాంట్ బచ్చన్

రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. హరీశ్ శంకర్ దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. హీరో రవితేజ స్వతహాగా బిగ్‌బి అమితాబ్ బచ్చన్‌కు వీరాభిమాని. చాలా సినిమాల్లో సందర్భానుసారంగా ఆయన్ని అనుకరిస్తూ కనిపించారు. ఇప్పుడు ఆయన పేరును స్ఫురించే టైటిల్‌తో రవితేజ సినిమా చేయడం విశేషం. ప్రస్తుతం ఈ సినిమా కేరళలోని కారంపూడిలో చిత్రీకరణ జరుపుకుంటున్నది. రవితేజతో పాటు చిత్ర ప్రధాన తారాగణం పాల్గొంటున్నారు. శుక్రవారం వింటేజ్ లుక్‌లో రవితేజ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో ఆయన బ్యాగీ ప్యాంట్‌లో కనిపిస్తున్నారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని, రవితేజ పాత్ర సరికొత్త పంథాలో ఉంటుందని చిత్ర బృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: అయనంక బోస్, సంగీతం: మిక్కీ జే మేయర్, రచన-దర్శకత్వం: హరీష్‌శంకర్.





# వేసవిలో టిల్లు హంగామా

'డీజే టిల్లు' చిత్రంతో యువతరానికి చేరువయ్యారు యువ హీరో సిద్ధు జొన్నలగడ్డ. హైదరాబాద్ లోకల్ యూత్ డీజే టిల్లుగా ఆయన పండించిన హాస్యం, సంభాషణలు బాగా గుర్తుండిపోయాయి. ఇప్పుడీ సినిమాకు సీక్వెల్‌గా 'టిల్లు స్క్వేర్' తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. మల్లిక్ రామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయిక.



## చీరకట్టులో అలరిస్తున్న లోస్లియా మరియనేసన్..

# శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్



**చేర్యాల,జనవరి 27 అక్షిత ప్రతినిధి:**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో పూరం రాకేష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ అధ్యక్షుడు ఆముదాల రంజిత్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ చైతన్య స్కూల్లో మత భావజాలాన్ని ప్రేరేపిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి నుండి కంప్లైంట్ రావడంతో ఎస్ఎఫ్ఐ నాయకులు స్కూలుకు వెళ్లి వివరాలు అడుగగా దీనికి సమాధానంగా స్కూల్ ఫ్యాకల్టీ దానిని సమర్థించుకోవడం ఎస్ఎఫ్ఐ నాయకులతో దురుసుగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా మతతత్వ భావాలను బోధిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ పై మరియు మతతత్వ భావాలు కలిగిన టీచింగ్ ఫ్యాకల్టీ మీద ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు దర్శనం రమేష్,రాకేష్ రెడ్డి,మహేష్,విష్ణు,రాహుల పాల్గొన్నారు.

# రామన్నపేట సిఐ గా బాధ్యతలు స్వీకరించిన ఎన్ వెంకటేశ్వర్లు



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా శనివారం ఎన్ వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్నపేట సర్కిల్ పరిధిలో మండలాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కొరకు ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు. గ్రామాల్లో అసాంఘిక శక్తులు, అపరిచిత వ్యక్తులు తారసపడితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సంఘవిద్రోహ శక్తులకు దూరంగా ఉండాలని, అసాంఘిక కార్యక్రమాలు, పెండింగ్ కేసులు ,శాంతి భద్రతలు , ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ముఖ్యంగా యువత మద్యానికి, వ్యసనాలకు, జూదానికి దూరంగా ఉండాలని సూచించారు.

# ప్రొ.కోదండరాంకు ఎమ్మెల్సీ ఎంపిక పట్ల జిల్లా జేఏసీ హర్షం



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మలి దశ తెలంగాణ ఉద్యమ రథసారథి, తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ (జేఏసీ) చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాంకు ఎమ్మెల్సీ ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మిర్యాలగూడ తెలంగాణ జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్, మాలోత్ దశరథ్ నాయక్, మాద్గుల శ్రీనివాస్ లు హర్షం వ్యక్తం చేశారు. శనివారం మిర్యాలగూడలోని అమరవీరుల స్థూపం వద్ద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడానికి కోదండరాం కృషి చేశారన్నారు. కోదండరాం సారథ్యంలో ఉద్యమం ఉధృతమయిందని తద్వారా రాష్టం ఏర్పాటయిందని చెప్పారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఎమ్మెల్సీ పదవీకి ఎంపిక చేయడం ఉద్యమకారులను ప్రోత్సహించినట్లు ఉద్యమకారులు భావిస్తున్నారన్నారు. భవిష్యత్ లో నియామకాల్లో ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమంలో రావిరాల అంజయ్య, అరుణ, దాసరాజు జయరాజు, పరమేష్, సీతారాములు, మారయ్య, కురం వెంకట్, నారాయణరెడ్డి, దేగ విటి, మనోజ్, హఫీజ్, కుంద శ్రీను, శర్మ, అస్లాం, నాగయ్య పాల్గొన్నారు.

# ఉపాధి పనులపై మండల స్థాయి ప్రజా వేదిక... ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

జాతీయ గ్రామీణ ఉపాధి పథకం మిర్యాలగూడ మండల స్థాయి సామాజిక తనిఖీకై ప్రజా వేదిక ఈ నెల 29న నిర్వహిస్తున్నట్టు ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. 2022-2024 ఆర్థిక సంవత్సరం లో చేపట్టిన పనులు, చెల్లింపులపై సామాజిక తనిఖీ ఉంటుందని ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

# నాగులవంచలో వివిసి ట్రస్ట్ భారీ విరాళం

**-జన్మభూమి రుణం తీర్చుకుంటున్న వివిసి ట్రస్ట్ చైర్మన్ వి. రాజేంద్ర ప్రసాద్**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**





వివిసి ట్రస్ట్ చైర్మన్ వంకాయలపాటి రాజేంద్ర ప్రసాద్ తన పుట్టిన ఊరు చింతకాని మండలం నాగులవంచలో తమ వివిసి ట్రస్ట్ ద్వారా నాగులవంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పది లాక్షలతో మధ్యాహ్న బోజనం చేసేందుకు బోజనశాలను కట్టించారు.నిన్న డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క చేతులమీదుగా ప్రారంభించారు.నాగులవాంచ గ్రామ ప్రజలకు 4 లక్షల వ్యయింతో నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్ ని సైతం భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రారంభించారు. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ వివిసి రాజేంద్రప్రసాద్ తను పుట్టిన జన్మభూమికి ఇంత అభివృద్ధి చేయటం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో వివిసి ట్రస్ట్ చైర్మన్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతు గతంలో మా తాతా వంకాయలపాటీ రామయ్య పేరు మీద ఉచిత కళ్యాణ మండపం నిర్మించామని తెలిపారు.పాఠశాలలో విద్యార్థుల కోసం వంకాయలపాటీ రామయ్య పేరు మీద 10 లక్షల వ్యయంతో బోజన శాల నిర్మించామని తెలిపారు.నాగులవంచలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలో డిజిటల్ లైబ్రరీ ఆర్వో ప్లాంట్ స్పోర్ట్స్ కిట్ అందిస్తానని హామి ఇచ్చారు.కళశాలలో ఇంటర్ మంచి మార్కులు ర్యాంక్ లు సాదించిన వారికి గోల్డ్ మోడల్ ఇస్తామని తెలిపారు.ముందు ముందు వివిసి ట్రస్ట్ ద్వారా నాగులవంచ ప్రజలకు ఏన్నో సౌకర్యాలు కలిస్తు అండగా ఉంటుందని చైర్మన్ వంకాయలపాటీ రాజేంద్రప్రసాద్ తెలిపారు.నాగులవంచ గ్రామ ప్రజలు వివిసి రాజా ను ఘనంగా సన్మానించి అభిమానాన్ని చాటుకున్నారు.

# ఆక్రమణకు గురైన ఉపాధ్యాయ ఉద్యోగస్తుల భవనం స్థలాన్ని పరిశీలన





**-చిట్టెంపాడు ప్రాథమిక పాఠశాల స్థలాన్ని పాఠశాలకు కేటాయించాలి**

**-ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ఎస్బిఐ బ్యాంకు ఎదురుగా ఉన్న అక్రమనకు గురైన ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగుల స్థలాన్ని ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి స్థలాన్ని పరిశీలించారు .అనంతరం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ 366 గజాల స్థలం పట్టాదారు గట్టు వెంకయ్య ప్రభుత్వ ఉద్యోగుల భవన నిర్మాణం కొరకు ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు కలిసి ఆనాడు ఉన్న ధర బట్టి కొనుగోలు చేసి సాదా బాయినమ రాసుకొని ఆ తర్వాత ఉద్యోగరీత్యా కొంతమంది ఉద్యోగస్తులు బదిలీపై కొన్ని జిల్లాలకు వెళ్లడంతో బిల్డింగ్ నిర్మించలేకపోయారు. ఇట్టి స్థలాన్ని గ్రామపంచాయతీ కి అప్పచెబుతున్నామని ఉద్యోగలు ఉపాధ్యాయులు కలిసి గ్రామపంచాయతీ అప్పజెప్పినట్టు గ్రామపంచాయతీలో ఇట్టి స్థలానికి సంబంధించిన రికార్డులు ఉన్నట్టుగా నా దృష్టికి వచ్చిందని పట్టాదారి వెంకయ్య కుమారుడు చంద్రయ్య ఈ స్థలం మాదే మేము అమ్మలేదంటూ ఇతర వ్యక్తులకు అమ్మి రిజిస్ట్రేషన్ చేసినట్టు నా దృష్టికి వచ్చింది. ఈ స్థల సమస్యపై కలెక్టర్ దిష్టికి కి ఆర్డిఓ కి తెలియజేసిన ఇట్టి స్థలాన్ని గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇట్టి స్థలాన్ని అప్పజెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇట్టి స్థలాన్ని ఆర్డిఓ వచ్చి వెంటనే విచారణ జరిపించి గ్రామపంచాయతీ స్వాధీనం చేసుకొని ఉద్యోగ ఉపాధ్యాయులకు అప్పగించాలని ఆయన కోరారు. అనంతరం మండలంలోని చిట్టెంపాడు గ్రామంలో ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఆయన మాట్లాడుతూ పాఠశాలల రి ఆర్గనైజేషన్ చెయ్యాలి ప్రాథమిక పాఠశాలలో ప్రతి పాఠశాలకు ఐదు తరగతి గదులు ఐదుగురు టీచర్లు ఉండే విధంగా ఏర్పాటు చేయాలి పట్టణ ప్రాంతాలలో విద్యార్థుల నమోదు శాతం ఎక్కువగా ఉన్నది కావున కొత్త పాఠశాలలను ఏర్పాటు చేయాలి ఆగిపోయిన ఉపాధ్యాయుల ప్రమోషన్లను బదిలీలను వెంటనే చేపట్టాలి చిట్టెంపాడు ప్రాథమిక పాఠశాల స్థలాన్ని ఆక్రమణకు గురికాకుండా పాఠశాలకు కేటాయించాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు జిల్లా కార్యదర్శి గ్యార నరసింహ, సంపత్ కుమార్, యుటిఎఫ్ మండల అధ్యక్షులు చిలువేరు నారాయణ, జంపాల అనిల్, మునుగోడు మండల అధ్యక్షులు పెరిక నరసింహ నాంపల్లి మండల ఉపాధ్యక్షులు పున్నం కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కారు నుండి రూ.4.74లక్షలు చోరీ చేసిన దొంగ అరెస్టు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఆగి ఉన్న కార్లలో ఉంచిన విలువైన వస్తువులను దొంగిలించే అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు చేయడం జరిగినది వివరాల్లోకి వెళితే తేదీ 13 9 20 23 రోజు మిర్యాలగూడ రిజిస్ట్రేషన్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ ముగించుకొని డబ్బులు కారులో ఉంచుకొని వెళుతున్న కారును పైన హోదా ఇచ్చిన దొంగలు వెంబడించి దామరచర్ల మండలంలోని క్రాంతి హోటల్ ముం%ంబ% పార్క్ చేసి భోజనానికి వెళ్ళినది గమనించి కారు ముందు అద్దం పగలగొట్టి అందులో ఉంచిన బ్యాగును దొంగిలించుకుని వెళ్లాడు. బ్యాగులో 4 లక్షల 74 వేల రూపాయలు దొంగిలించినట్టు వాడపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. శనివారం మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నర్సింహులు సిబ్బంది గూడూర్ ఎక్స్ రోడ్ వద్ద మధ్యాహ్నం రెండు గంటల సమయంలో వాహన తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి మోటార్ సైకిల్ పై వస్తూ పోలీసులను చూస్తూ పారిపోతుండగా పట్టుకొని విచారించగా తాను చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడు. అదేవిధంగా మిర్యాలగూడ రైల్వే స్టేషన్ లో దొంగిలించుకుని తన గ్రామమైన నెల్లూరు జిల్లా కప్పరాల తిప్పకు వెళుతున్నట్టు తుపాకుల హనుక్ కుమార్ నేరాలను ఒప్పుకున్నాడు. అతను డిసి చీటర్ ముద్దాయి హనుక్ కుమార్ ని స్థానిక జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా జ్యూడిషియల్ కస్టడీకీ తరలించాలని ఆదేశించారు. తదుపరి విచారణ నిమిత్తం ఇతన్ని పోలీస్ కస్టడీకి తీసుకొని ఇతర కేసులలో ఇతని ఉన్న విషయాల గురించి పరిశీలిస్తామన్నారు.

# మహిమూద్ జ్ఞాపకార్థం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి డయాలసిస్ పేషెంట్లకు వీల్ చైర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ పేషెంట్లకు వీల్ చైర్ లేని కారణంగా ఇబ్బంది గురవుతున్నారని తెలుసుకొని మాజీ మునిసిపల్ కౌన్సిలర్ కీ. శే ఎండి.మహమూద్ జ్ఞాపకార్థంగా కుమారులు యండి అంజద్, యండి.అహ్మద్ వీల్ చైర్ ను శనివారం మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.రవినాయక్, సైదానాయక్, శ్రీను నాయక్, హాస్పిటల్ డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.



# జనరంజక పాలనలా ...సీఎం రేవంత్

**పదేళ్ల కేసీఆర్ కుట్రలకు తెలంగాణ ప్రజలు బలి**

**ప్రజా పాలనలో నా వంతు పాత్ర**

**సీఎంకు మాజీ మంత్రి మోత్కుపల్లి శుభాకాంక్షలు**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



సీఎం రేవంత్ రెడ్డి జన రంజక అద్భుతమైన పాలన అందిస్తున్నారని మాజీ మంత్రి సీనియర్ రాజకీయ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. ఈ మేరకు శనివారం తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మీడియా పాయింట్ లో విలేకరులతో మాట్లాడుతూ నెల రోజుల పాలన చూస్తుంటే చాలా సంతోషంగా ఉన్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ఒరవడితో ముందుకు సాగుతుందన్నారు. ఈ ప్రభుత్వం ప్రజల మధ్యన ఉన్నదని భావనను కల్పిస్తుంది అన్నారు. భవిష్యత్తులోనే ఇదే వర్ని కొనసాగించాలని మేధావులు, ప్రజా సంఘాల నేతలతో సూచనలు తీసుకుంటూ ముందుకు వెళ్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేందుకు రాత్రి, పగలు ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రజా పాలనలో తన వంతు పాత్ర నిర్వహిస్తానని స్పష్టం చేశారు. తన అనుభవాన్ని సలహాలను ప్రభుత్వానికి ప్రజలకు ఇవ్వడానికి తాను ఎప్పుడు సిద్ధమేనని అన్నారు. టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకునేందు ప్రయత్నిస్తున్నాడని అన్నారు. కెసిఆర్ ఆటలు ఇక తెలంగాణలో సాగవని మొత్తం తెలంగాణలో పార్లమెంట్ సీట్లు అన్నీ కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో తెలంగాణ మాదిగలంతా ముక్త కంఠంతో కేసీఆర్ కు చరమగీతం పాడి కాంగ్రెస్ కు పట్టం కట్టారని గుర్తు చేశారు. ప్రజల కోసం పనిచేస్తున్న ఏకైక ప్రభుత్వం రేవంత్ ప్రభుత్వమని అన్నారు. ప్రజల వద్దకు పాలనగా రేవంత్ ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. తెలంగాణ ప్రజలు 10 సంవత్సరాలు కేసీఆర్ కుట్రలకు బలయ్యారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి పాలన సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త గిరెడ్డి ముకుంద రెడ్డి, హైకోర్టు అడ్వకేట్ సగరపు ప్రసాద్, తెలంగాణ యువ నాయకులు మాతంగి శ్రీనివాస్, జననేత జనతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

భారతీయ జనతా పార్టీని గెలిపించడానికి సిద్ధం గా ఉన్నారు...



వార్త 8లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 28 జనవరి 2024

పేజీలు : 8


# కట్టడం పూర్తి కాలే.. కూలడానికి సిద్ధం

- ఇది కేసీఆర్ సర్కారు తీరు
- రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- ఒకే రోజు రూ. 134.5 కోట్ల పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన యువతకు ఉపాధి కల్పించేందుకు జిల్లాలో స్కిల్ డెవలప్‌మెంట్
- సెంటర్ పలు రోడ్లు, బ్రిడ్జిలకు శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించిన మంత్రి



నల్గొండ, అక్షిత ప్రతినిధి :

కేసిఆర్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులు నిర్మాణం కాక ముందే కూలిపోతున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల నాణ్యతకన్నా కమీషన్లపైనే దృష్టిపెట్టిందని అందువల్లే ఒక్క ప్రాజెక్టు కూడా నాణ్యంగా లేదని.. ప్రజాధనాన్ని వృధా చేసిన ఆ పార్టీ నాయకులు ఇవ్వాల మాకు నీతులు చెప్పడం ఏమిటని ఆయన మండిపడ్డారు.సాగర్ లో నీరు లేకపోవడం,శ్రీశైలం సోరంగ మార్గం ద్వారానే నీటి కోసం రాజశేఖర్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1500 కోట్లు మంజూరు చేసి పనులు మొదలు పెట్టినట్లు, పనులు అసంపూర్తిగా ఉన్నయాని, మూడు సంవత్సరం ల్లో సొరంగ మార్గం పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తామని తెలిపారు.ఏ.యం.అర్.పి....మిగతా 2లో



## గంజాయిని తరలిస్తున్న ముగ్గురు నిందుతులు అరెస్ట్ చేసిన ఖమ్మం వన్ టౌన్ పోలీసులు

వార్త 8లో



## సెల్ టవర్ల ఏర్పాటుపై ప్రజల ఆగ్రహం...

**చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కృష్ణారావు.**

కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:

కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ అంజయ్య నగర్ లో ఎలాంటి అనుమతులు లేకుండా సెల్ టవర్లను ఇండ్ల మధ్యన ఏర్పాటు చేయడం వలన స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ...మిగతా 2లో

## సమాజ సేవతోనే నిజమైన గుర్తింపు



కోదాడ అక్షిత ప్రతినిధి

గణతంత్ర దినోత్సవం రోజున కోదాడ డివిజన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీ తిరుమల హాస్పిటల్ యాజమాన్యం శ్రీమతి డాక్టర్ ప్రమీల శ్రీపతి రెడ్డి కి రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా చేస్తున్న సేవలను గుర్తించి కలెక్టర్ చే జిల్లా ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా ఈరోజు మాజీ ఎంపీటీసీలు నూనె సులోచన అంబడీ కర్ర శ్రీనివాస్ లు వారికి శాలువా బొకేతో సన్మానం చేయడం జరిగినది కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి పాల్గొన్నారు.



## ఫిబ్రవరి రెండు నుంచి పాలేరు నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్

వార్త 8లో

# కుట్టు శిక్షణతో ఉపాధి..కోమటి రెడ్డి

నల్గొండ, అక్షిత ప్రతినిధి :

జిల్లా కేంద్రంలో దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం మహిళా ప్రాంగణంలో మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమంను రాష్ట్ర రహదారులు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శనివారం ...మిగతా 2లో





## విద్యార్థుల శాస్త్రీయ దృక్పథంతో విద్యాభ్యాసం కొనసాగించాలి

వార్త 8లో

# కట్టడం పూర్తి కాలే.. కూలడానికి సిద్ధం







(మొదటి పేజీ తరువాయి)

ద్వారా త్రాగు నీరు రెండు రోజులు అవుతుందని, మెయిన్ కెనాల్ లైనింగ్ పనులు 510 కోట్ల రూ.లతో,310 కోట్ల రూ.లతో డిస్ట్రిబ్యూటరీ ల పనులు నెలలోపు టెండర్ పిలిచి పనులు మొదలు పెట్టనున్నట్లు తెలిపారు.ముషంపల్లిలో రూ. 99.80 కోట్ల నిధులతో నల్గొండ, ముషంపల్లి, ధర్మాపురం, కన్నేకల్, తిప్పర్తి రోడ్డు వెడల్పు,పటిష్ట పరచు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి.. ముషంపల్లి పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పాఠశాలలో ఇప్పటికీ కనీసం స్వచ్ఛమైన తాగునీరు అందించని ప్రభుత్వం మిషన్ భగీరథ పేరుమీద వేలకోట్లు దోపిడి చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ముషంపల్లి పాఠశాల సమావేశంలో మాట్లాడుతు న్న మంత్రికి.. పాఠశాలలో పిల్లలకు,







టీచర్లకు త్రాగునీటి గురించి స్థానికులు విన్నవించగా.. తక్షణమే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా కిన్లీ కంపెనీ వారితో సమన్వయం చేసుకొని హైకెపాసిటీ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.అదే విధంగా రెండు అదనపు క్లాస్ రూం లు,5 లక్షల రూ లతో అంగన్ వాడి భవనం నిర్మాణం మంజూరు కు మంత్రి ప్రకటించారు.వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.గ్రామం లో మిగిలిన సి.సి.రోడ్లకు 20 లక్షలు మంజూరు చేశారు. సైడ్ డ్రైన్ తో పాటు ఎస్.సి.కాలనీ,బి.సి.కాలనీ లో సి.సి.రోడ్లు సి.సి.రోడ్లు నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. రాజకీయాలు శాశ్వతం కాదని.. నాయకునిగా మనం చేసిన మంచి పనులే మనల్ని పదికాలాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలబెడుతాయన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఇవ్వాల నల్గొండలో వివిధ పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. నల్గొండ పట్టణంలో నిర్మిస్తున్న స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ కు శంకుస్థాపన చేసిన మంత్రి.. అనంతరం మాట్లాడుతూ.. ఇది ఒక భవనం కాదని ఎందరో నిరుద్యోగ యువతీ యువకుల జీవితాల్లో, కుటుంబాల్లో వెలుగులు నింపే దీపమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అందరు నాయకుల్లాగా.. తాను ప్రారంభోత్సవాలు చేసి చేతులు దులుపుకునే రకం కాదని.. ప్రారంభించిన ప్రతీ పనిని పూర్తి చేసేవరకు పర్యవేక్షిస్తానని.. నిర్మాణం పూర్తియిన తర్వాత స్కిల్ సెంటర్లో నా నల్గొండ బిడ్డలకు కోర్సు ముగిసిన రెండు నుంచి మూడు నెలల్లో ఉపాధి దొరికేలా సిబ్బందితో పనిచేయిస్తానని మంత్రి తెలిపారు.ఇది తన కలల ప్రాజెక్టు అని.. నన్ను గుండెల్లో పెట్టుకున్న నల్గొండ యువత రుణం తీర్చుకోవడానికి నాకు దొరికిన అవకాశమని మంత్రి అన్నారు. యువత కూడా చెడు వ్యసనాలకు, దురలువాట్లకు లోనుకాకుండా స్కిల్ సెంటర్ లో చేరి మీ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని నేను కోరుకుంటున్నా. ఉద్యోగాలు రాలేదని డిప్రెషన్ లోకి వెళ్లకుండా స్కిల్ సెంటర్లో చేరి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆయన యువతకు సూచించారు.నల్గొండ బిడ్డలకు ఏ కష్టం వచ్చినా.. తాను అండగా ఉంటా.. కొద్ది రోజులు ఎక్కువ మంది నన్ను కలవడానికి రావడం వల్ల అందరిని కలవలేకపోతున్నా... అయ్యో మంత్రిని కలుద్దమనుకుంటే కలవలేకపోయామని నారాజు కావద్దు మీ అందరి గుండె చప్పుడు నాకు తెలుసు.. మీ ఇంట్లో మనిషిగా మీ అందరి సమస్యలను తీర్చుతానని మాటిస్తున్నాను. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకుంటా.. చెప్పిన ప్రతీ పనిని పూర్తి చేస్తానని ప్రకటించారు. అంతకు ముందు.. నల్గొండ పట్టణం పానగల్ లో ఒక కోటి 35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన బాలసదనం, 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న వయో వృద్ధుల వసతి గృహం కు, నల్గొండ జిల్లా, కనగల్ మండలం దర్వేశి పురం గ్రామం లో 12 కోట్ల 40 లక్షల అంచనా తో నిర్మించనున్న మహబూబ్ నగర్-నల్గొండ రోడ్డు హై లెవెల్ బ్రిడ్జి పునర్ నిర్మాణ పనులకి శంకుస్థాపనలు చేశారు.నల్గొండ పట్టణంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి కేంద్ర భవనం నిర్మాణా పనులకు శంకుస్థాపనజిల్లా కేంద్రంలో ఐ టీ. ఐ కళాశాల ఆవరణ లో 20 కోట్ల రూ లతో బ్యాక్ ఆధ్వర్యంలో నిర్మించనున్న నైపుణ్య అభివృద్ధి కేంద్ర భవనం పనులకు మంత్రి శంకు స్థాపన చేశారు మంత్రి మాట్లాడుతూ నిరుద్యోగ యువత కు, ఐ టి. ఐ.,పాలిటెక్నిక్,డిగ్రీ చదువుకున్న యువతీ,యువకులకు 3 నెలలకు ఒక బ్యాచ్ చొప్పున ప్లంబర్,ఎలక్ట్రీషియన్,కంప్యూటర్ బేసిక్స్, ఇంకా వివిధ కోర్సుల్లో శిక్షణ నిర్వహించి వారికి స్వయం ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు.వారం పది రోజుల్లో టెండర్ పిలిచి నెల రోజుల్లో పనులు మొదలు పెట్టీ ఆరు నెలల్లో పనులు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.ఇంకా అవసరమైతే పది కోట్ల రూ లతో అన్ని సౌకర్యాలు కల్పించి ఈ కేంద్రాన్ని రాష్ట్రం లోనే మోడల్ గా రూపదించ నున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో తెలిపిన విధంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నైపుణ్య అభివృద్ధి శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని అన్నారు.యువత ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని తమ స్వ శక్తి తో నిరాశ చెందకుండా కష్టపడి ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, న్యాక్ డైరెక్టర్ జనరల్ బిక్షపతి,డైరెక్టర్ రాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ల ఏర్పాటుపై ప్రజల ఆగ్రహం...

(మొదటి పేజీ తరువాయి)

విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో కలిసి అంజయ్య నగర్ లోని ఏర్పాటుచేసిన సెల్ టవర్లను ఎమ్మెల్యే కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ నివాసాలు ఉంటున్న ఇండ్ల మధ్యలో సెల్ టవర్ ను ఏర్పాటు చేయడం వలన వారి యొక్క ఆరోగ్యాలపై ప్రభావం పడుతుందని ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన సెల్ టవర్ ను అధికారులు ఎందుకు తొలగించడం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్వరమే సెల్ టవర్ ను తొలగించాలని కూకట్పల్లి డిసి కృష్ణయ్య, టిపిఓ సుస్మితలకు ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో నరేందర్ గౌడ్, మక్కాల నర్సింగ్,ఇర్ఫాన్, తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు శిక్షణతో ఉపాధి..కోమటి రెడ్డి




(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ పేద మహిళలు కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమం సద్వినియోగం చేసుకొని కుటుంబం కు ఆసరాగా నిలవాలని అన్నారు.కుట్టు మిషన్ నేర్చుకున్న మహిళలకు కోమటి రెడ్డి ప్రతీక్ పౌండేషన్ ద్వారా కుట్టు మిషన్ అంద చేస్తానని,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని తెలిపారు.జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి మాట్లాడుతూ 30 రోజుల పాటు 60 మంది మహిళలకు కుట్టు మిషన్ శిక్షణా నిర్వహించనున్నట్లు తెలిపారు.కుట్టు శిక్షణా పొందిన మహిళలకు ప్రభుత్వం శాఖల ద్వారా పనులు కల్పించ నున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు నైపుణ్య అభివృద్ధి,శిక్షణా కార్యక్రమాలు 20 రకాలు గా గుర్తించి శిక్షణా అంద చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,ఇంఛార్జి మున్సిపల్ కమిషనర్ అబ్బ గొని రమేష్,మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి విజయేందర్ రెడ్డి,మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణ వేణి,,మైనార్టీ నాయకులు షేక్ జహంగీర్ బాబా,ఎం.డి. సర్వర్, బషీ రుద్దీన్,ఎం.డి.ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని పి వైష్ణవి జాతీయస్థాయి ఎస్ జి ఎఫ్ యోగా పోటీలకు ఎంపిక

చేర్యాల,జనవరి 27 అక్షిత ప్రతినిధి: చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పి వైష్ణవి 7వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఉమ్మడి మెదక్ జిల్లాలో ఇటీవల జరిగిన ఎస్ జి ఎఫ్ యోగా రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచినందున,



జాతీయస్థాయి ఎస్ జి ఎఫ్ యోగా పోటీలకు వైష్ణవి ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈనెల 29 నుండి ఫిబ్రవరి 6 వరకు జైపూర్ లో జరుగుతున్న జాతీయస్థాయి ఎస్ జి ఎఫ్ లోగా పోటీల్లో పాల్గొంటున్న వైష్ణవి ని శనివారం పాఠశాల హెచ్ఎం ఐలయ్య, గ్రామ సర్పంచి చీపురు రేఖ మల్లేష్ యాదవ్, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ కోతిదాసు, మరియు పిఈటి వ్యాయామ ఉపాధ్యాయులు కవిత, ఉపాధ్యాయులు కలిసి విద్యార్థిని వైష్ణవిని వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించి అభినందించారు.

# పెళ్లయిన ఆడపిల్లలకు త్వరలో తులం బంగారం పథకం

## సర్పంచుల పెండింగ్ బిల్లుల కొరకు పోరాటం చేస్తా

## కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**అక్షిత న్యూస్ రాయపర్తి**



త్వరలోనే పెళ్లయిన ఆడపిల్లలకు ప్రస్తుతం అందించే కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారాన్నికాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని, ఇన్నాళు ్లగా చేసిన పనులకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్న సర్పంచుల కొరకు బిల్లులను వెంటనే విడుదల చేయడానికి పోరాటానికి కొనసాగిస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల అసోసిని రెడ్డి అన్నారు ఈరోజు మండల కేంద్రంలోని ఎంపీపీ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దారులకు 96 లక్షల 11,136 రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు అనంతరం మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పెళ్లైన ఆడపిల్లల కోసం హామీ ఇచ్చినట్లుగా తులం బంగారాన్ని కూడా అందించడానికి కృషి చేస్తుందని స్వల్ప కాలంలోనే రెండు గ్యారెంటీలను అమలు చేసి మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నట్లుగానే మిగిలిన అన్ని హామీలను ఆరు గ్యరంటీలను అమలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో రాయపర్తి ఎమ్మార్వో ఎంపీడీవో ఎంపీటీసీ జినుగు అనిమిరెడ్డి జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ వివిధ గ్రామాల సర్పంచులు కల్యాణ లక్ష్మి లబ్ధిదారులు పాల్గొన్నారు.

# హైకోర్టు జడ్జి మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లాఎస్పి రాహుల్ హెగ్డే



**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

ఈరోజు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి పుల్లా కార్తీక్ సూర్యాపేట జిల్లా పర్యటన దృష్ట్యా జిల్లా కోర్టు నందు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమం నందు జిల్లా కోర్టు జడ్జి .రాజగోపాల్ , జిల్లా అదనపు జడ్జి శ్రీమతి.అమరావతి ఉన్నారు.

# చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ సార్ హైటెక్ స్కూల్ విద్యార్థి జిల్లా స్థాయి కి ఎంపిక



**అదిలాబాద్ అక్షిత బ్యూరో:-**

అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లోని ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాల ఎనిమిది నుంచి పది తరగతుల విద్యార్థులకు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను మండల స్థాయి లో నిర్వహించారు ఈ టెస్ట్ లో మండల పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు, మండల స్థాయి లో ఉత్తమ ప్రదర్శన చేసిన జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఇచ్చోడ, సార్ హైటెక్ స్కూల్ విద్యార్థులను జిల్లా స్థాయి కి ఎంపిక చేశామని నిర్వాహకులు లింగన్న, సంతోష్ గార్లు తెలిపారు, ఈ కార్యక్రమం లో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు రవికాంత్ రెడ్డి,ప్రవీణ్,అర్చన, హిమధర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి కొండ సురేఖను కలిసిన కొమురవెల్లి ఆలయ కమిటీ



**చేర్యాల(కొమురవెల్లి),జనవరి 27 అక్షిత ప్రతినిధి:**

కొమురవెల్లి దేవాలయ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు కమిటీ నియామకం అయిన సందర్భంగా, శనివారం దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను మరియు జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని హైదరాబాదులోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి మరియు కమిటీ సభ్యులు అల్లం శ్రీనివాస్, ముస్త్యాల దామోదర్, తాళ్లపల్లి రమేష్, లింగంపల్లి శ్రీనివాస్, మేడికుంట శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ నాయకులు మహాదేవుని శ్రీనివాస్ ఉన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జాతర సందర్భంగా పార్కింగ్ ప్రదేశాల నుండి ఆలయం వరకు ఎలక్ట్రిక్ ఆటోలు ఏర్పాటు చేయడం గురించి మంత్రిని కోరడం జరిగింది. త్వరలోనే దాతల సహకారంతో 120 గదుల సముదాయం నిర్మించడం కొరకు కొమ్మూరి ప్రతాపరెడ్డి సూచనలతో దేవాదాయ శాఖ మంత్రి కి విన్నవించడం జరిగింది. ఈ విషయాలపై మంత్రి సురేఖ సానుకూలంగా స్పందించి దేవాలయాన్ని అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా నిధులు కేటాయింపు మరియు భక్తులకు అసౌకర్యాలు కలగకుండా దేవాదాయ శాఖ వారికి అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించినట్లు చైర్మన్ తెలిపారు.

# కాంగ్రెస్ బలోపేతానికి గంగాధర్ విశేష కృషి

**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరునగర్ గంగాధర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారని వేములపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ నాగవెల్లి మధు అన్నారు. శనివారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరునగర్ గంగాధర్ నాల్గవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు సీనియర్ కాంగ్రేస్ నాయకులు తిరునగర్ గంగాధర్ గంగాధర్ స్ఫూర్తితో పార్టీ బలోపేతానికి కృషి చేసి రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రేస్ అభ్యర్థిని అత్యధిక మెజారీటితో గెలిపించాలని ఆకాంక్షించారు.



# క్రీడా ప్రాంగణం, సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**అక్షిత న్యూస్ రాయపర్తి**

అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అభివృద్ధి ఫలాలు అందాలన్నదే కాంగ్రెస్ పార్టీ ఉద్దేశమని తొందర్లోనే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలుపరిచి ప్రజలందరికీ ఇచ్చిన నెరవేర్చుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు ఈరోజు రాయపర్తి మండలం రాగన్న గూడెం గ్రామంలో నిర్మించిన తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని మరియు గ్రామంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టంను ప్రారంభించారు అనంతరం యశస్విని రెడ్డి ఉత్సాహంగా వాలీబాల్ ఆడి యువకులు క్రీడలలో రాణించాలని క్రీడా ప్రాంగణాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి రాగన్న గూడెం సర్పంచ్ రెంటాల గోవర్ధన్ రెడ్డి రాయపర్తి ఎంపీపీ జీనుగు అనిమిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ రాయపర్తి మండలం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వూగ మునిత సుదర్శన్ రెడ్డి బండి కుమార్ కృష్ణారెడ్డి గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# తెలంగాణ తొలి పొద్దు ప్రొఫెసర్ కేశవరావు జాదవ్-తెలంగాణ ఉద్యమకారులు

ఖమ్మం/అక్షిత బ్యూరో :

ప్రత్యేక తెలంగాణకై జీవితాన్ని అంకితం చేసిన గొప్ప తెలంగాణ వాది ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ అని తెలంగాణ ఉద్యమకారులు అన్నారు.నిన్న ఖమ్మంలో అమరవీరుల స్తూపం వద్ద ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 ఏళ్ల ఉద్యమ చరిత్రలో ఆటుపోట్లు ఎదుర్కొంటూ తన కుటుంబాన్ని పట్టించుకోకుండా తెలంగాణ నే తన కుటుంబంగా భావించి ఉద్యమాలు నిర్వహించిన గొప్ప మేధావి జాదవ్ సార్ తెలంగాణలో జరిగిన అన్ని ఉద్యమాలలో జాదవ్ సార్ పాత్ర అనిర్వచనీయమైనది మానవ హక్కుల ఉద్యమంలో గాని నిజాం వ్యతిరేక ఉద్యమంలో గాని తెలంగాణ తొలి మలిదశలో ఉద్యమాల్లో గాని జాదవ్ సార్ ప్రముఖ పాత్ర పోషించారు ఉస్మానియా యూనివర్సిటీలో ఇంగ్లీష్ ప్రొఫెసర్ గా ఉంటూ సమాజంలో జరిగే అన్ని పరిణామాలను విద్యార్థులకు తెలియజేస్తూ వారిని చైతన్యపరిచిన అభ్యుదయ వాది. రామ్ మనోహర్ లోహియా అనుచరుడిగా ప్రభుత్వం నక్సలైట్లకు మధ్య చర్చలు జరిగినప్పుడు మధ్యవర్తిత్వం వహించిన ధీరుడు.తొలి దశ తెలంగాణ ఉద్యమంలో జైలు జీవితం



గడిపి మలిదశ ఉద్యమంలో తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ కి నాయకత్వం వహించిన నిఖార్సైన తెలంగాణ నాయకుడు ఆచార్య జయశంకర్ సార్ కు ఉద్యమంలో తీసుకోవలసిన చర్యలపై అనేక సూచనలు అందించినవాడు.హరగోపాల్ సార్ కి గురువు.సామాజిక ప్రజాస్వామిక తెలంగాణ కావాలని అహర్నిశలు శ్రమించిన వ్యక్తి జాదవ్ సార్ అని వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు మలక సురేష్ డాక్టర్ ఆంజనేయులు దోకుపర్తి సుబ్బారావు పగడాల నరేందర్ సతీష్ బుక్కా సత్యనారాయణ దశరథ రామ్ కామిశెట్టి శ్రీనివాస్ భాస్కర్ షకీన మిడిదొడ్డి తిరుపతి రఘు తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లి మండల డప్పు బృందం మోతతో దద్దరిల్లిన ఢిల్లీ పరేడ్



గరిడేపల్లి అక్షిత న్యూస్.

ఢిల్లీలో జరిగిన 75 వ గణతంత్ర వేడుకల్లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన అమరవరపు సతీష్ డప్పు కళా బృందం ఆధ్వర్యంలో మహిళా డప్పు కళాకారులు పాల్గొని చక్కని ప్రతిభను చాటుకున్నారు. తెలంగాణ రాష్ట్రం తరపున తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డాక్టర్ మామిడి హరికృష్ణ సహకారంతో సంగీత నాటక అకాడమీ అందె మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అందె భాస్కర్ సౌజన్యంతో ఢిల్లీ పరేడ్ లో డప్పు ప్రదర్శన చేయటం సంతోషకరం అని అన్నారు. నారీ శక్తి లో మహిళలే డప్పులు కొట్టడం పల్లెటూరు నుండి దేశ రాజధాని ఢిల్లీలో డప్పులు కొట్టడం ఆనందంగా ఉంది అని మాస్టర్ అమరవరపు డప్పు సతీష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఢిల్లీ పరేడ్ లో పాల్గొన్న డప్పు కళాకారులు అప్పన్నపేట గ్రామానికి చెందిన కల్పన, నాగమణి, సంధ్య, అనురాధ, భువనేశ్వరి , రోష్ణవి, పరెడ్డిగూడెం గ్రామానికి చెందిన మార్త, అనిత, కల్మలచెరువు గ్రామానికి చెందిన లావణ్య, ధనమ్మ, పొనుగోడు గ్రామానికి చెందిన రేవూరి రజిత, నవ్య నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామానికి చెందిన సంధ్య మహిళా డప్పు కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రెడ్డిగూడెంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేసిన ఎమ్మెల్యే

తుంగతుర్తి అక్షిత ప్రతినిధి........



తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండల కేంద్రంలోని రెడ్డిగూడెం గ్రామంలో శనివారం నాడు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామిల్ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభోత్సవాలు చేసినా ఎమ్మెల్యే రెడ్డిగూడెం గ్రామంలో వెటర్నరీ నూతన భవనం , ఎస్సీ కమ్యూనిటీ హాల్, స్కూల్ భవనం, స్మశాన వాటిక ప్రారంభించినారు ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు ప్రహరి గోడ లేకపోవడంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే నా నిధుల నుండి ఐదు లక్షల రూపాయలను నిర్మాణానికి కేటాయిస్తున్నారని తెలియజేసినారు ఇవే కాకుండా మునుముందు నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో నడుపుతానని తెలియజేసినారు ఇట్టి కార్యక్రమంలొ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జ దీపిక , డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న, జెడ్పిటిసి సురంభ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు రేతినేని శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ బరపటి ఉపేందర్ మండల నాయకులు ప్రజా ప్రతినిధులు, ఎంపీడీవో సరోజ, ఎంపీఓ రాజేష్, ఏపీవో వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు అవిలమల్లు, గ్రామ శాఖ అధ్యక్షుడు దగ్గుల మల్లయ్య, ఎంపీటీసీ శ్రావణ్, నల్లారి సందీప్, నాగవెల్లి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాలేరులో 19 కేజీల గంజాయిని పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు

ఖమ్మం/అక్షిత బ్యూరో :



ఖమ్మం జిల్లా పాలేరులో గంజాయి తరలిస్తున్న ఒడిస్సా కు చేందిన వ్యక్తి హైద్రాబాద్ కు తరలించే క్రమంలో నేలకొండపల్లి ఎక్సైజ్ సిఐ పోశెట్టి ఆధ్వర్యంలో అతనిని అదుపులోకి తీసుకోని 19 కిలోల ఏండు గంజాయి ప్యాకేట్లను స్వాధీనం చేసుకున్నారు.నిందితున్ని విచారించి కేసు నమోదు చేశారు.ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు రామకృష్ణ శంకర్ సిబ్బంది పాల్గోన్నారు.

# సి.ఐ గా బాధ్యతలు స్వీకరించిన ఎన్ వెంకటేశ్వర్లు

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా శనివారం ఎన్ వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్నపేట సర్కిల్ పరిధిలో మండలాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కొరకు ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు. గ్రామాల్లో అసాంఘిక శక్తులు, అపరిచిత వ్యక్తులు తారసపడితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సంఘవిద్రోహ శక్తులకు దూరంగా ఉండాలని, అసాంఘిక కార్యక్రమాలు, పెండింగ్ కేసులు ,శాంతి భద్రతలు , ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ముఖ్యంగా యువత మద్యానికి, వ్యసనాలకు, జూదానికి దూరంగా ఉండాలని సూచించారు.



# కోడంగల్‌లో గంజాయి పట్టివేత

కొడంగల్,అక్షత ప్రతినిధి:

కొడంగల్ మండలం తెలంగాణ కర్ణాటక సరిహద్దుల్లో రాళ్లపల్లి సమీపంలోని చెక్ పోస్ట్ దగ్గర కొడంగల్ ఎస్సై భరత్ రెడ్డి మరియు సిహెచ శివరాములు గౌడ్ ,నరేందర్ రెడ్డి, కృష్ణ, బాబు, ఆధ్వర్యంలో వెహికల్స్ తనిఖీ నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులు ఒక హెచ్ ఎఫ్ డీలక్స్ ద్విచక్ర వాహనంపై కర్ణాటక నుండి కొడంగల్ కు వస్తుండగా అనుమానస్పదంతో వారిని చెక్ చేయగా ఒక ఎర్రటి బ్యాగులో రెండు కిలోల గంజాయి స్వాధీనపరచుకొని పంచుల సమక్షం తూకం చేయగా రెండు కిలోలు బరువు కలిగి ఉండి రూ.40 వేలు విలువగల గంజాయిని వారి నుండి స్వాధీనం చేసుకుని కొడంగల్ పిఎస్ లో ఎస్సై భరత్ రెడ్డి ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా మేము గత ఆరు నెల క్రితం కర్ణాటక నుండి ఇట్టి గంజాయిని తీసుకొచ్చి కొడంగల్ పట్టణ ప్రాంతాలలో కొంతమంది యువకులకు ఇట్టి గంజాయిని కిలో చొప్పున 20వేలకు అమ్మి వ్యాపారం చేస్తామని తెలిపారు. అట్టి వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము అని కొడంగల్ సిఐ రాములు స్థానిక పోలీస్ స్టేషన్లో ప్రెస్ మీట్ నిర్వహించి ఇట్టి విషయం వెల్లడించారు బాధ్యులైన అట్టి ముగ్గురు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని రిమాండ్కు తరలించారు.ఇకముందు ఎవరైనా సరే కొడంగల్ పట్టణ ప్రాంతంలో చట్ట విరుద్ధమైన గంజాయి కల్తీ మారకద్రవ్యాలు విక్రయించిన ప్రోత్సహించిన వారిపై చట్టరీత్యా గట్టి చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

# లింగయ్య మృతదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సతీమణి పుష్ప

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

రామన్నపేట మండలంలోని నీర్నేముల గ్రామానికి చెందిన ఆవుల లింగయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. మృతదేహానికి నకిరేకల్ ఎమ్మెల్యే సతీమణి వేముల పుష్ప సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి 10వేల ఆర్థిక సాయం



అందించారు. ఆమె వెంట గంగుల వెంకట్ రెడ్డి, కందిమల్ల గోపాల్ రెడ్డి, చలమల్ల నవీన్ కుమార్, నోముల ప్రవీణ్, సుర్వి సతీష్, నోముల విష్ణు, ముత్యాల శివ, కడారి నాగరాజు, ఆవుల యుగేందర్, సన్నీ, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు వినతిపత్రం అందజేసిన జర్నలిస్టులు



**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం లో ఈరోజు జరిగిన అవిశ్వాస తీర్మానం సమావేశానికి పత్రికా విలేకరులను, ఎలక్ట్రానిక్ మీడియాలో కొందరిని అనుమతించి మరి కొందరికి ప్రవేశం లేదంటూ జిల్లా డిపిఆర్వో స్థానిక వర్కింగ్ జర్నలిస్టు లకు అనుమతి ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ స్థానిక రైతు బజార్ వద్ద రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సీనియర్ జర్నలిస్టు లు బంటు క్రిష్ణయ్య, పాల్వాయి రవీందర్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన సూర్యాపేట వర్కింగ్ జర్నలిస్టు లు.జర్నలిస్టు ల మద్య చిన్న, పెద్ద అంటూ విభేదాలు సృష్టిస్తున్న డిపిఆర్ వో పై చర్యలు చేపట్టాలని త్వరలోనే సిఎం రేవంత్ రెడ్డి కి సమాచార ప్రసార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే గుంటగండ్ల జగదీష్ రెడ్డి కి, సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి వినతిపత్రం అందజేస్తామని, సోమవారం కలెక్టర్ కార్యాలయం లో జరిగే ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వాలని, కలెక్టర్ కార్యాలయం వద్ద జర్నలిస్టులు అందరూ కలిసి నిరసన వ్యక్తం చేయాలని వారు తెలిపారు.

# సిపిఐజనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలి

**వేములపల్లి అక్షితప్రతినిధి :**



ఆదివారం మండల కేంద్రంలో జరిగే జనరల్ బాడీసమావే శాన్ని విజయవంతంచేయాలని సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరికోరారు. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటువెంకటేశ్వర్లుహాజరు కానున్నట్లుఆయన తెలిపారు. జనరల్ బాడీ సమావేశంలో సమావేశంలో మండల పరిధిలోని పలు ప్రజా సమస్యలపై చర్చించి,మండల కేంద్రంలోని అద్దంకి నార్కట్ పల్లి రహదారిపై ఉన్న సర్వీస్ రోడ్డు ఏర్పాటు ప్రధాన ఎజెండాగా ఎంచుకొని సర్వీస్ రోడ్డు సమస్య పరిష్కారం కోసం తగిననిర్ణయాలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పంట పొలాల కోసం రైతన్న తిప్పలు





**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

నాగార్జునసాగర్ ఆయకట్టులోని గరిడేపల్లి మండలంలోని రైతులు పొలాలు ఎండిపోతుండడంతో పంట పొలాలను కాపాడుకోవడం కోసం నరక యాతన అనుభవిస్తున్నారు. రవి సీజన్లో వరి నాట్లు వేసిన తర్వాత గత 15 రోజుల నుండి భూగర్భ జలాలు భారీగా అడుగంటడంతో సేద్యం చేసిన వరి పొలాలను కాపాడుకోవడం కోసం లక్షల్లో ఖర్చు పెట్టడానికి కూడా వెనుకడుగు వేయడం లేదు. ఎకరానికి 20000 వరకు ఖర్చు పెట్టి సాగు చేసిన పంట పొలాలు కండ్ల ముందు ఎండిపోతుండడంతో చెల్లించిన రైతు గుండెలు గుబ్బేలుమంటూ రైతులు బోర్లు మరియు బావులు పూడిక తీయడం కోసం వేల నుండి లక్షల వరకు కూడా ఖర్చు పెట్టడానికి వెనుకాడడం లేదు. బోరు వేస్తే నీరు పడతాయో పడవో తెలియదు కానీ సుమారు 50 వేల రూపాయల వరకు ఖర్చు అవుతుంది. అదే బావి పూడిక తీయడం కోసం అయితే సుమారు 50 వేల నుండి 80 వేల వరకు ఖర్చు అవుతుంది. మనుషుల సహాయంతో క్రేన్ సహాయంతో పూడిక తీయడానికి 30 వేల నుండి 40 వేల వరకు ఖర్చు అవుతుంది. ఇంత గడ్డు పరిస్థితిలో కూడా రైతన్న వెనుకడుగు వేయకుండా అపర భగీరధుని లాగా పోరాటం చేస్తున్నాడు. కాబట్టి రైతును ఆదుకోవాలని ప్రభుత్వం ఆదుకోవడం కోసం నాగార్జునసాగర్ జలాశయం నుండి ఒక తడి నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని కోరుకుంటున్నారు.

# మరిపెడలో ఘనంగా ఎలక్ట్రీషియన్ డే



**మరిపెడ అక్షిత ప్రతినిధి:-**

మరిపెడ మండలంలో ఎలక్ట్రీషియన్ డే ఆ సంఘం అధ్యక్షుడు బయ్యా రవి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎలెక్రిషన్ కార్మికులను ఆదుకోవాలని, కార్మికులందరికీ లేబర్ కార్డులు ఇప్పించాలని కోరారు. అదే విధంగా నీరుపేద కార్మికులను గుర్తించి వారికీ ప్రజా పాలనలో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. యూనియన్ భవనానికి స్థలాన్ని కేటాయించాలని, కార్మికులకు ప్రమాద భీమా అందించాలన్నారు. అదేవిధంగా యూనియన్ లోని కార్మికులంతా కలిసి సమస్యల సాధనకు కృషి చేయాలన్నారు. తొలుత పట్టణంలో బైక్ ర్యాలీ తీసి అనంతరం జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శ్యామ్, నాగరాజు, వేణు, రాజేందర్, శ్రీను బోధ, సతీష్ బల్ల, రావిరాళ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# లయోలా టెక్నో స్కూల్ నందు ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**అక్షిత చిట్యాల:**

చిట్యాల పట్టణంలోని లయోలా టెక్నో స్కూల్ నందు శనివారం రోజున స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు చాలా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది అందులో ఉండే కష్టసుఖాలు ఏంటో తమకు ఈరోజు తెలిసి వచ్చిందని, ఉపాధ్యాయులు చెప్పే ప్రతి విషయాన్ని జాగ్రత్తగా వినాలని ,తద్వారా చదువులో రాణించాలని తమ అనుభవాన్ని పంచుకున్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు మరియు పాఠశాల చైర్మన్ సుందరరాజు, ప్రిన్సిపాల్ ఎండి జమీరుద్దీన్, పాఠశాల డైరెక్టర్లు కిరణ్, వెంకన్న, శ్రావణ్ . ఉపాధ్యాయులు మధు,జానకి, లక్ష్మీ ,ఉష ,సలహా ,రాణి, నర్మద, హాజీరా, సుల్తానా, లావణ్య, అనిత, జ్యోతి ,యశోద, దుర్గ, ప్రభ, సుజాత ,సరస్వతి ,ధనలక్ష్మి ,సురేందర్, శ్రీశైలం , రాజు మొదలవారు పాల్గొన్నారు...

## విద్యార్థులను ప్రోత్సహించడానికి ఎప్పుడు ముందుంటా..!

జనగామ, అక్షత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండనాగారం ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఏళ్ల చంద్రారెడ్డి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సుమారు 5000 విలువగల వివిధ రకాలప్రైజులు బహుకరించారు అనంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థులను ప్రోత్సహించడానికి ఎప్పుడు అందుబాటులో ఉంటారని, విద్యార్థులకు సహాయం అందించడానికి అందుబాటులో ఉంటానని తెలిపారు. చదువులపై ఆసక్తి కలగాలని అన్నారు. అనంతరం కవిత రాజనసయ్య ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యాబోధన అందించి విద్యార్థులను సన్మార్గంలో నడిపిన ఉపాధ్యాయులకు సిద్దయ్య, వెంకటేష్ లను సన్మానించారు, ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ బత్తిని రాజలింగం,ఆరేళ్ల భాస్కర్, శబరి మల్లారెడ్డి, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మానేపల్లి భూమయ్య, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేషనల్ బీసీ కమీషన్ ఛైర్మన్ హన్సరాజ్ గంగారామ్ ను కలిసిన జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి

## కులగణన లతోనే

## సామాజిక న్యాయం

## అసమానతలు లేని సమాజం కోసం

## కులగణనే ప్రధాన లక్ష్యం




**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

నేషనల్ బీసీ కమీషన్ ఛైర్మన్ హన్సరాజ్ గంగారామ్ అహిర్ ను జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి కలిశారు. దేశంలోనూ, తెలుగు రాష్ట్రాలలోనూ బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై దుండ్ర కుమారస్వామి ఆయనతో చర్చించారు.హైదరాబాద్ కు వచ్చిన ఛైర్మన్‌ను హరితా ప్లాజా లో కలసి తెలంగాణా రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల సమస్యలు, బీసీల కోసం దేశ వ్యాప్తంగా అమలు చేయాల్సిన సంక్షేమ పథకాలను, ఓబీసీలకు రిజర్వేషన్లు తదితర విషయాలపై చర్చించారు.దేశవ్యాప్తంగా కులగణన చేస్తే సామాజిక, ఆర్థిక ,విద్య, ఉద్యోగ రాజకీయ రంగాలలో సంపూర్ణంగా వివరాలు లభ్యమవుతాయని అప్పుడే సామాజిక కులాల పరిస్థితులను తెలుసుకొని తద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయవచ్చని అన్నారు.ఓబీసీ జాబితాలో లేక పోవటం వల్ల బీసీ కులాలకు చెందిన పేద విద్యార్థులు జాతీయ స్థాయిలో విద్య, ఉద్యోగ పరంగా రిజర్వేషన్లు కోల్పోతున్నారని తెలిపారు దుండ్ర కుమారస్వామి. జాతీయ బీసీ కమిషన్ కులాలపై మరికొన్ని చర్యలు తీసుకోవాలని.. రాష్ట్రాలలోని స్థితిగతులపై లోతుగా అధ్యయనం చేసి మంచి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాలుగా గుర్తింపు ఉన్న అన్ని కులాలను పరిశీలించి వాటన్నింటిని పరిగణలోకి తీసుకొని రిజర్వేషన్లు వర్గీకరణ చేస్తేనే అందరికీ న్యాయం జరుగుతుందని కోరారు దుండ్ర కుమారస్వామి. ప్రస్తుతం దేశంలో బీసీ జాబితాలో ఉన్న కులాల కంటే అగ్రవర్ణాలలో ఉన్న కులాలకే విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు దక్కుతున్నాయని, బీసీలకు మాత్రం సమాన అవకాశాలు లేక తీవ్రంగా నష్టపోతున్నారని దుండ్ర కుమారస్వామి తెలిపారు. దేశంలో జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లను 27 నుంచి 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు దుండ్ర కుమారస్వామి. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షుడు సాయి యాదవ్ మరియు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాజేష్ యాదవ్ మరియు బీసీ దళ్ రాష్ట్ర కమిటీ పాల్గొన్నారు.

# పంచతంత్ర పాఠశాల విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు




**చేర్యాల,జనవరి 27 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణంలోని పంచతంత్ర పాఠశాలలో శనివారం తెలంగాణ డెంటల్ హాస్పిటల్ వారిచే విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించగా, సుమారుగా160 మంది విద్యార్థులకు దంత పరీక్షలు చేశారు.తదనంతరం దంత వైద్యులు డాక్టర్ ప్రణీత్ యాదవ్ విద్యార్థులకు దంతరక్షణ గురించి కొన్ని సలహా సూచనలు చేశారు.ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం ఆధ్వర్యంలో డాక్టర్ ప్రణీత్ కు సన్మానం చేసి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బాలకిషన్, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పట్టభద్రులంతా ఓటును నమోదు చేసుకోవాలి...

## ఫిబ్రవరి 6వరకి చివరి తేదీ...

## డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల్లో పట్టభద్రుల ఎన్నికల కోసం అర్హులైన వారు ఫిబ్రవరి 6వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఇంతకు ముందు ఓటు వేసిన వారు కూడా తిరిగి దరఖాస్తు చేసుకోవాలని జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేయజేశారు. రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన వాళ్ళకే మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఓటు నమోదు పై ఎలాంటి ఇబ్బందులు,సందేహాలు ఉన్న డీసీసీ కార్యాలయంలో , అన్ని మండల కేంద్రాలల్లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో స్పెషల్ డ్రైవ్ ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వారికి సహాయకరంగా మండల నాయకులు మరియు ప్రతి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉంటారని అన్నారు. దరఖాస్తు కోసం ఫారం18 కూడా అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు.

ఎమ్మెల్సీ ( ఫారం-18) దరఖాస్తు కు పొందుపర్చవలసిన/జత పర్చవలసిన ధ్రువీకరణ పత్రములు.

ఓటరు కార్డు యొక్క జిరాక్స్ ప్రతి (ఓటరు కార్డు నెంబరు, పార్ట్ నెంబర్,పార్ట్ యందు గల సీరియల్ నెంబర్

రెండు కలర్ పాస్ ఫోటోలు

టెన్త్ మెమో జిరాక్స్ ప్రతి

డిగ్రీ /డిప్లమా యొక్క మెమో

డిగ్రీ డిప్లమా యొక్క పట్టా ధ్రువీకరణ పత్రము

ఆధార్ కార్డు యొక్క జిరాక్స్ ప్రతి

అన్ని జిరాక్స్ ప్రతులపైన గెజిట్ అధికారితో అటెస్టేడ్ చేయించిన తరువాతనే ఆన్లైన్/ ఆఫ్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు.



# ఎమ్మార్పీఎస్ టీఎస్ నంగునూరు మండల్ అధికార ప్రతినిధిగా దేవులపల్లి కృష్ణ మాదిగ ....




**నంగునూరు, అక్షిత ప్రతినిధి :**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీను నాయకత్వంలో నంగునూరు మండలం అధికార ప్రతినిధిగా దేవులపల్లి కృష్ణను జిల్లా అధికార ప్రతినిధి సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి దేవులపల్లి రాజేందర్ ఆధ్వర్యంలోరాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శీను చేతుల మీదుగా మండల అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా దేవులపల్లి కృష్ణ మాట్లాడుతూ నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపుమేరకు తూచా తప్పకుండా పనిచేస్తానని మాదిగ జాతికి ఎక్కడ అన్యాయం జరిగినా చురుకుగా పాల్గొని పనిచేస్తా అని నాకు అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించిన జిల్లా అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్ కు మరియు జిల్లా కమిటీ కి .మండల కమిటీ. సీనియర్ నాయకులకి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చేర్యాల రాజు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నరసింహులు. గ్రామ శాఖ అధ్యక్షులు దేవులపల్లి నాగరాజు. తదితరులు పాల్గొన్నారు.

# మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా జైన వసంత.....

**నంగునూరు, అక్షిత ప్రతినిధి :**

సిద్దిపేటలో మహిళా కాంగ్రెస్ కమిటీల లో బాగాగంగా నంగునూరు మండల అధ్యక్షురాలు జైన వసంత ను. నియమి ంచారు. వసంత మాట్లాడుతూ మండలంలో ఉన్న మహిళల పట్ల పూర్తి స్థాయిలో సేవలు అందిస్తా అన్నారు. పార్టీ కోసం పని చేస్తా మన్నారు. నన్ను నంగునూరు మండల అధ్యక్షు రాలు గా నియమించి నందుకు నాకూ ఎంతో గర్వంగా ఉందని అన్నారు. నా పైన నమ్మకం ఉంచి అధ్యక్షురాలుగా నియమించినా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతీ ఒక్క రీ ధన్యవాదాలు తెలిపారు.



# ఫార్మసీ రంగంలో దేశంలోనే అత్యుత్తమ విద్యా సంస్థగా నిలిచింది అనురాగ్ యూనివర్సిటీ... సీఈవో నీలిమ

**అక్షితన్యూస్ ఘట్కేసర్ శనివారం 27**

గత కొన్నేళ్లుగా నాణ్యమైన ఉన్నత విద్యను అందిస్తూ పూర్తి అంకిత భావంతో భావి తరాల భవిష్యత్తుకు మంచి పునాది వేస్తున్న విద్యాసంస్థగా ఎంతో కీర్తిప్రతిష్టలను పొందుతున్న అనురాగ్ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకమైన ర్యాకింగ్‌లను సాధించి తన ఇంజనీరింగ్, ఫార్మసీ రంగాల్లో దేశంలోనే అత్యుత్తమ విద్యాసంస్థగా నిలుస్తోందిఅని అనురాగ్ యూనివర్సిటీ సీఈవో నీలిమ తెలిపారు శనివారం ఘట్కేసర్ మండల్ వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీ ప్రెస్ కాన్ఫరెన్స్ లొ ఆమె మాట్లాడుతూ అనురాగ్ విశ్వ విద్యాలయం అందిస్తున్న అర్హత కలిగిన అన్ని కోర్సులు ప్రోగ్రామ్‌లు ఏన్ బీఏ ఏన్ఏ సీసీ అక్రిడేషన్ పొందడం విశేషం 100 ఎకరాలువిస్తీర్ణంలో, 10 లక్షల చదరవు అడుగుల్లో సువిశాలమైన విస్తీర్ణంలో అత్యుత్తుమ విద్యాప్రమాణాలతో కూడిన అతి పెద్ద ఉన్నత విశ్వ విద్యాలయంగా అనురాగ్ యూనివర్సిటీ తన ప్రత్యేకతను చాటుకుంటోంది ఇక ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించిన విద్యార్థులకు ఈఏపి సీఈ టి లో 20000 ర్యాంకుల వరకు పొందిన విద్యార్థులకు 50% ట్యూషన్ ఫీజు మినహాయింపు, మెరిట్ స్కాలర్‌షిప్ అందిస్తామని అనురాగ్




యాజమాన్యం ప్రకటించింది. ఇక అనురాగ్ విశ్వవిద్యాలయం 2023-24 విద్యా సంవత్సరంలో స్పోర్ట్స్ కోటాలో అడ్మిషన్లు పొందే విద్యార్థులకు ట్యూషన్ ఫీజులో 100% వరకు రాయితీతో కూడిన స్కాలర్‌షిప్‌లను అందించింది. అలాగే రాబోయే విద్యా సంవత్సరానికి ఎన్‌సిసి, ఇతర పెర్ఫార్మింగ్ ఆర్ట్సులో కూడా అడ్మిషన్లు పొందే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందించాలని నిర్ణయించినట్లు అనురాగ్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ తెలిపారు ఈ కార్యక్రమంలో బాలాజీ ఉట్ల రిజిస్ట్రార్, సీఈవో నీలిమ విజయ కుమార్ ఇంజనీరింగ్ స్కూల్, మహీపతి శ్రీనివాస్ రావు డైరెక్టర్, అడ్మిషన్స్ డైరెక్టరేట్, డీన్లు, డైరెక్టర్లు మరియు అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు...

# విధి నిర్వహణలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరినజి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

శనివారం బి. యన్ రెడ్డి నగర్ డివిజన్లోని జి హెచ్ ఎంసి పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తున్న కాలనీ లో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ పరిశుభ్రంగా ఉంచాలని. విధి నిర్వహణలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని కార్పొరేటర్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్ ఎఫ్ ఏ బాలకృష్ణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# చెల్లని పాచికలు... కోదాడ ఛైర్‌పర్సన్ వైస్ ఛైర్మన్ పీఠాలు హస్తగతం

- కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ లపై నెగ్గిన అవిశ్వాసం
- అవిశ్వాసానికి అనుకూలంగా 29 మంది కౌన్సిలర్లు
- అవిశ్వాసానికి వ్యతిరేకంగా ముగ్గురు కౌన్సిలర్లు
- అవిశ్వాసానికి గైరహాజరైన బీఆర్. ఎస్ పార్టీ కౌన్సిలర్,హాజరై తటస్థంగా ఉన్న మరో బీఆర్ఎస్ కౌన్సిలర్
- కోదాడ లో మునిసిపల్ పీఠం చే జార్చు కున్న బీఆర్. ఎస్
- కోదాడ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పదవులు హస్తగతం







**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పురపాలక సంఘ చైర్పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ వైస్ చైర్ పర్సన్ పద్మ మధుసూదన్లపై శనివారం పాలకవర్గ సభ్యులు ప్రవేశపెట్టిన తీర్మానం నెగ్గింది. ఎన్నికల అధికారి కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ సమావేశ మందిరంలో అవిశ్వాస తీర్మానానికి సభ్యుల నుండి ఓటింగ్ నిర్వహించారు మొత్తం పాలకవర్గ సభ్యులు 35 మంది కాగా ఒకరి మృతి చెందగా మొత్తం 34 మందిఉన్నారు. కాగా అవిశ్వాస తీర్మాన సమావేశానికి టిఆర్ఎస్ కౌన్సిలర్ కల్లూరు పద్మజ గైర్హాజరయ్యారు. సమావేశ మందిరంలో ఉన్న 33 మంది కౌన్సిలర్లలో 29 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశారు. వ్యతిరేకంగా నలుగురు కౌన్సిలర్లు ఓటు వేయగా దీంతో మెజారిటీ కౌన్సిలర్ల ఆమోదం మేరకు చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ లపై అవిశ్వాస తీర్మానం నెగ్గినట్లు ఎన్నికల అధికారి ఆర్డీవో సూర్యనారాయణ వెల్లడించారు. కాగా చైర్ పర్సన్ వైస్ చైర్మన్ లను పీఠాలను కాంగ్రెస్ పార్టీ హస్త గతమయ్యాయి. చైర్ పర్సన్ గా సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ గా కందుల కోటేశ్వరరావు లు ఎన్నిక అయ్యే అవకాశం ఉన్నట్లు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు వెల్లడించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ పాల్గొన్నారు.



# మెట్రో వాటర్ వర్క్స్ ఎండిసుదర్శన్ రెడ్డి ని కలిసి పలు సమస్యలు వివరించినఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి**

శనివారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మెట్రో వాటర్ వర్క్స్ ఏం.డి.శ్రీ.సుదర్శన్ రెడ్డి ని వారి యొక్క కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు .ప్రధానంగా గతంలో దాదాపు 80 కిలోమీటర్ల మేర నూతన వాటర్ పైప్ లైన్స్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. దానికి తోడుగా మరో 18 కిలోమీటర్ల మేర అదనపు వాటర్ పైప్ లైన్స్ మంజూరు చేయాలని కోరారు. శివారు ప్రాంతాల్లో ఉన్న వారికి ఎంతో మేలు చేసినట్టు అవుతుంది అని తెలిపారు. అలాగే శివారు ప్రాంతాల అభివృద్ధి కోసం నూతన యూ.జీ.డి. డ్రైన్స్ మంజూరు చేయాలని సుధీర్ రెడ్డి కోరారు. దానికి దాదాపు 40 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయాలని కోరారు .అనంతరం మెట్రో వాటర్ వర్క్స్ ఏం.డి.శ్రీ. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా మరో 18 కిలోమీటర్ల నూతన వాటర్ లైన్స్ మంజూరు చేస్తామని తెలిపారు. నూతన యూ.జీ.డి .లైన్స్ కోసం నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. దానికి సుధీర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



# గంజాయిని తరలిస్తున్న ముగ్గురు నిందుతులు అరెస్ట్ చేసిన ఖమ్మం వన్ టౌన్ పోలీసులు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం వన్ టౌన్ సిఐ స్వామి ఆధ్వర్యంలో నిన్న ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు రైల్వే స్టేషన్ మార్గంలో ముగ్గురు వ్యక్తులుఅనుమానాస్పదంగా బ్యాగులతో ట్రైన్ దిగి ఆటో స్టాండ్ వైపు వస్తుండగా పోలీసులు వారిని పట్టుకొని బ్యాగులు తనిఖీ చేయగా ఎండు గంజాయి వున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారని టౌన్ ఏసీపీ హరికృష్ణ తెలిపారు. అందులోని ఒక వ్యక్తి పేరు నీలం రాజు (హుజురాబాద్)మరో ఇద్దరు మైనర్లు వున్నారని తెలిపారు. గంజాయి త్రాగటానికి మరియు అమ్మటానికి అలవాటు పడిన నిందుతులు నీలం రాజు మరో ఇద్దరు మైనర్లు హుజురాబాద్ నుండి శృంగవరపు కోట వెళ్లి తెలిసిన వ్యక్తి వద్ద 5 కిలోల గంజాయి తక్కువ ధరలకు కొనుగోలు చేసినట్లు వివరించారు. కొనుగోలు చేసిన గంజాయి ని హుజురాబాద్ లో గంజాయి త్రాగటానికి అలవాటుపడిన వ్యక్తులకు చిన్న చిన్న ప్యాకెట్ చేసి విక్రయించేందుకు తిరిగి ట్రైన్ లో ఖమ్మం వచ్చిన నిందుతులు ఖమ్మం రైల్వే స్టేషన్ లో దిగి ఇక్కడ నుండి బస్ లో హుజురాబాద్ వెళ్ళుటకు బస్ స్టేషన్ కు వెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారని తెలిపారు . వారి వద్ద నుండి 5 కిలోల ఎండు గంజాయి 3 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందుతులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటునట్లు తెలిపారు.

# ఫిబ్రవరి రెండు నుంచి పాలేరు నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్

**-టోర్నమెంట్ బ్రోచర్ ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం రూరల్ మండలం కరుణగిరి కేంద్రీయ విద్యాలయం రోడ్ లో పీఎస్ఆర్ యూత్ ఏనుగు మహేష్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2 నుంచి 9వ తేది వరకు పాలేరు నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ జరగనుంది. ఇందుకు సంబంధించిన బ్రోచర్ టీ షర్ట్స్ ను హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆవిష్కరించారు.టోర్నమెంట్ నిర్వహణకు శ్రీకారం చుట్టిన మహేష్ ని పొంగులేటి ప్రత్యేకంగా అభినందించారు.

# ఖమ్మంలో పేకాట ఆడుతున్న 12 మంది అరెస్ట్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరంలోని బాలాజీ నగర్లో 15-19-95, ఇంటి నెంబర్ గల ఇంటి అడ్డగా చేసుకొని పేకాట అడుతున్న 12 మందిని అరెస్ట్ చేసి ఖానాపురం హావేలి పోలీస్ స్టేషన కు తరలించినట్లు ఖమ్మం టౌన్ ఏసీపీ హరికృష్ణ తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గత కొంతకాలంగా నగరంలో గుట్టుచప్పుడు కాకుండా కొంతమంది పేకాట శిభిరం నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో శుక్రవారం రాత్రి సమయంలో టాస్క్‌ఫోర్స్ ఖానాపురం హవేలీ పోలీసులు అకస్మికంగా దాడిచేసి 12 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.నిందుతులలో 29 వార్డు కార్పొరేటర్ భర్త కొప్పెర ఉపేందర్ రావు కారేపల్లి వైస్ యంపిపి శ్రీనివాస్ రావు కూడా వున్నట్లు తెలిపారు. నిందుతులపై ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ లో సెక్షన్ 3 , 4 ఆఫ్ తెలంగాణ స్టేట్ గేమింగ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఖమ్మం నగరంలో నివాసం వుంటున్న గేటు కారేపల్లికి చెందిన యల్లమద్ది శంకర్ ఆధ్వర్యంలో పేకాట కొనసాగుతుందని తెలిపారు.

# నిస్వార్థమైన నీతివంతమైన భారతీయ జనతా పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారు...

## కేంద్ర మంత్రి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



శనివారం రోజు గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం లో కేంద్ర మంత్రి వర్యులు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి , చేవెళ్ల మాజీ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి ప్రేమెందర్ రెడ్డి , రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామా రంగారెడ్డి ,బి.జే.వై. ఎమ్ రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ , అసెంబ్లీ నియోజకవర్గాల బీజేపీ కంటేస్టేడ్ ఎమ్మెల్యే అభ్యర్థులు , రాష్ట్ర నాయకులు,పార్లమెంటు కన్వీనర్ , అసెంబ్లీ కన్వీనర్లు , జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శులు , మండల అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శులు ,వివిధ మోర్చల అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శులతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బీజేపీ కంటేస్టేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు ,ఈ సందర్భంగా ,కేంద్ర మంత్రి వర్యులు,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ ,కాంగ్రెస్ రెండు పార్టీలు ఒక్కటేనని ,ఈ ప్రభుత్వం పార్లమెంట్ ఎన్నికల కోసం అది చేస్తాం, ఇది చేస్తాం అని ప్రజలను మభ్య పెడుతు మోసం చేస్తున్నారన్నారు , ప్రజలు మంచి చేసే ,నిస్వార్థమైన నీతివంతమైన భారతీయ జనతా పార్టీ ని గెలిపించడానికి సిద్దం గా ఉన్నారని మన ప్రార్టీ కార్యకర్తలు బూతు స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి కేంద్ర ప్రభుత్వం చేసిన సంస్కరణలు, మంచి పనులు వివరిస్తూ నరేంద్ర మోదీ నేతృత్వంలో బీజేపీ కి ప్రజలు మద్దతు గా ఉండి ఓటు వేస్తే కలిగే ప్రయోజనాలను తెలిజేయాలని సూచించారు, చేవెళ్ల మాజీ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రేపు జరగబోయే చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ ప్రణాళికాబద్దంగా పనిచేయాలని, అన్ని నియోజకవర్గాల్లో పోటీచేసిన అభ్యర్థులు వారి వారి మండలాల్లో , డివిజన్లలో పూర్తి స్థాయిలో పర్యటిస్తూ ప్రజలతో కలుస్తూ, మరిన్ని చేరికలతో పార్టీనీ బలోపేతం చేయాలన్నారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి బూతుల్లో ప్రజలను కలుస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించాలని , విజయ సంకల్ప యాత్ర , రామ మందిర్ యాత్ర విజయవంతం చేయాలని కోరారు, రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ అన్ని నియోజవర్గాల్లో వారి వారి బూతు స్థాయిలో కార్యకర్తలు,నాయకులు దేశాభివృద్ధికి , ప్రజలకు కేంద్ర ప్రభుత్వం చేసిన సంస్కరణలు వివరించి చెప్పాలన్నారు, వారి బూత్ స్థాయి నుండి చేరికలు చేపట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, లక్ష్మణ్ ముదిరాజ్, రాఘవేందర్ రావు, బొయిని మహేశ్ యాదవ్, సైదులు, గంగల రాధాకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల శాస్త్రీయ దృక్పథంతో విద్యాభ్యాసం కొనసాగించాలి

**-నేలకొండపల్లి ఎంఈవో బి.రాములు**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

జన విజ్ఞాన వేదిక నేలకొండపల్లి మండల శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి మండల స్థాయి ప్రతిభా పరీక్షలో మండలంలోని 16 ఉన్నతపాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాధికారి బి.రాములు మాట్లాడుతూ విద్యార్థులు మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సిహెచ్ భాస్కర్ రెడ్డి మండల అధ్యక్షులు సుంతరమోని నాగార్జున జిల్లా బాధ్యులు ఇ వెంకటేశ్వర్లు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఇంగ్లీష్ మీడియం విభాగంలో ఆరెగూడెం జడ్పీ పాఠశాల తెలుగు మీడియం విభాగంలో జడ్పీ పాఠశాల పైనంపల్లి ప్రైవేట్ పాఠశాల విభాగంలో సెయింట్ ఫ్రాన్సిస్ - కొత్తూరు పాఠశాలలు నిలిచాయి.

# ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహణ

**అక్షితన్యూస్ ఘట్కేసర్ శనివారం27**

మల్లారెడ్డి హాస్పిటల్ వారి సౌజన్యంతో ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని గట్టు మైసమ్మ బీసీ హాస్టల్ లొ ఉచితంగా శనివారం హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు ఈ శిబిరానికి మాల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ భద్ర రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లిపావని జంగయ్య యాదవ్ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి ఘట్కేసర్ మున్సిపల్ ఒకటవ వార్డ్ కౌన్సిలర్ చందుపట్ల వెంకటరెడ్డి స్థానిక కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్ ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్ మల్లారెడ్డి హాస్పటల్ సిబ్బంది స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

